జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
NIZAMABAD EDITION

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967

నిజామాబాద్ శుక్రవారం 2 అక్టోబర్ 2026 సంపుటి : 16 సంచిక : 207 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయనం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# కాలుష్యంతో ముప్పు..

## రసాయనాలు, మురుగుతో కలుషితమవుతున్న జలాలు



బోధన్

ఒకప్పుడు మత్స్య సంపద, తాగు, సాగునీటికి ఆధారంగా ఉన్న చెరువులు.. ప్రస్తుతం కొన్నిచోట్ల కనీసం పంటల సాగుకు కూడా పనికి రాకుండా కలుషితమవుతున్నాయి. పట్టణాలు, గ్రామాల్లోంచి వచ్చే మురుగుతోపాటు నిబంధనలకు విరుద్ధంగా పలుచోట్ల పరిశ్రమల వ్యర్థాలు చెరువుల్లోకి మళ్లిస్తుండడంతో జలాలు రంగు మారుతున్నాయి. కొన్నిచోట్ల గుర్రపు డెక్క పేరుకుపోయి నీటిలోని ఆక్సిజన్ తగ్గి చేపలు మృత్యువాత పడుతున్నాయి.

**ప్రాణ వాయువు తగ్గుతోంది..**

బోధన్‌లోని పాండు, చెక్కి చెరువుల్లోకి మురుగు చేరుతుండడంతో నీరు కలుషితమవుతోంది. చెరువుల్లో గుర్రపు డెక్క విపరీతంగా పేరుకుపోవడంతో నీటిలో ప్రాణవాయువు తగ్గి చేపలు మృత్యువాత పడుతున్నాయి. చేపల పెంపకంపై ఆధారపడిన కుటుంబాల ఉపాధిపై ప్రభావం పడుతోంది. చెరువు పరిసరాల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి.

**పరిశ్రమలతో ముప్పు..**

నిజామాబాద్ శివారులోని కాలూర్, ఖానాపూర్ ఎల్లాయ్, గుండారం చెరువు పరిసరాల్లో పెద్ద సంఖ్యలో రైస్ మిల్లులు ఉన్నాయి. కొన్ని పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలు, మురుగు చెరువుల వైపు మళ్లిస్తున్నారని స్థానిక రైతులు ఆందోళన చెందుతున్నారు. రసాయన వ్యర్థాలు నీటిలో కలిసి రంగు మారుతుండడంతో కనీసం సాగు అవసరాలకు వినియోగించుకోలేని పరిస్థితి తలెత్తుతోంది. పరిశ్రమల వ్యర్థాలతో భూగర్భ జలాల నాణ్యత కూడా ప్రశ్నార్థకంగా మారుతోంది.

# 108 సేవల్లో కామారెడ్డి జిల్లా ప్రథమ స్థానం



**బదిలీపై వెళ్తున్న ప్రోగ్రాం మేనేజర్ జనార్దన్‌కు ఘన వీడ్కోలు**

**నూతన ప్రోగ్రాం మేనేజర్ సంపత్‌కు ఆత్మీయ స్వాగతం**

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)** అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ వైద్య సహాయం అందించడంలో 108 అంబులెన్స్ సేవలు కీలకపాత్ర పోషిస్తున్నాయని 108 ఉద్యోగులు పేర్కొన్నారు. ఈ సేవలను సమర్థవంతంగా నిర్వహించడంలో అధికారులు, ప్రోగ్రాం మేనేజర్లు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడం ఎంతో ముఖ్యమని అన్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి నిజామాబాద్ క్లస్టర్ పరిధిలో కామారెడ్డి జిల్లా 108 సేవలకు గత 10 నెలలుగా ప్రోగ్రాం మేనేజర్‌గా సేవలందించిన జనార్దన్ మంచిర్యాల జిల్లా ప్రోగ్రాం మేనేజర్‌గా బదిలీపై వెళ్తున్న సందర్భంగా కామారెడ్డి జిల్లా 108 ఉద్యోగులు ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు

## గర్గుల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

## 48 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేయాలి

## కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, షెడ్లు, మరుగుదొడ్లు తప్పనిసరి

## నాణ్యతా ప్రమాణాలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలి

## కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)** రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరకు సులభంగా విక్రయించుకునేలా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించిన ఆయన, రైతులకు అందుతున్న సౌకర్యాలు, ధాన్యం నాణ్యతా ప్రమాణాలు, కొనుగోలు ప్రక్రియ, చెల్లింపుల విధానం తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు తమ పంటను తీసుకువచ్చిన సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని

# ఉగ్రవాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



రైతులకు అందుబాటులో కొనుగోలు సౌకర్యం..

విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ

గ్రామ అభివృద్ధిలో భాగంగా శ్రమదానం..

పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

# రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం



**బాన్సువాడ, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి):** రైతులకు అండగా నిలిచి, వారు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించే లక్ష్యంతో బాన్సువాడ నియోజకవర్గంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం బాన్సువాడ సొసైటీ పరిధిలోని కొల్లూరు గ్రామంలో, బుడ్మి సొసైటీ పరిధిలోని తాడ్కోల్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను

# నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు ప్రత్యేక ఖో-ఖో సంఘాలు

అక్టోబర్ 22న రెండు జిల్లాల్లో ఎన్నికలు.. ప్రక్రియ ప్రారంభం

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి)** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఖో-ఖో అసోసియేషన్‌ను నూతన జిల్లాల ప్రకారం నిజామాబాద్, కామారెడ్డి జిల్లా ఖో-ఖో అసోసియేషన్లుగా విభజించి, రెండు జిల్లాలకు ప్రత్యేకంగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రక్రియ ప్రారంభమైనట్లు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఖో-ఖో అసోసియేషన్ అధ్యక్షుడు జీ.వి. భూమారెడ్డి, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అతికుల్లా తెలిపారు. ఈ మేరకు గురువారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి జిల్లా ఖో-ఖో అసోసియేషన్‌ను నూతన జిల్లాల ప్రకారం విభజించి, ప్రత్యేక జిల్లా సంఘాలను ఏర్పాటు చేయాలని 2026 జూలై 12న నిర్వహించిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఖో-ఖో అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశంలో తీర్మానం చేసినట్లు పేర్కొన్నారు. ఆ తీర్మానం మేరకు ప్రస్తుతం రెండు జిల్లాలకు ప్రత్యేక సంఘాల ఏర్పాటు, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలిపారు.

**నిబంధనల మేరకు ఎన్నికల నిర్వహణ**

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (SATS), తెలంగాణ ఖో-ఖో అసోసియేషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మండలాల వారీగా ఓటర్ల జాబితాలు, జనరల్ బాడీ సభ్యులు, ప్రతినిధుల పేర్లు, వారి హోదాలకు సంబంధించిన వివరాలను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియలో అర్హులైన ప్రతినిధులు పాల్గొనేలా అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

**అక్టోబర్ 22న నిజామాబాద్‌లో ఎన్నికలు**

నిజామాబాద్ జిల్లా ఖో-ఖో అసోసియేషన్ ఎన్నికలను అక్టోబర్ 22, 2026న నిజామాబాద్‌లోని ఎచ్+హా'ం భవన్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు నిబంధనల ప్రకారం కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

**కామారెడ్డిలోనూ అదే రోజు ఎన్నికలు**

అదేవిధంగా కామారెడ్డి జిల్లా ఖో-ఖో అసోసియేషన్ ఎన్నికలు కూడా అక్టోబర్ 22, 2026న కామారెడ్డిలోని లయోలా ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. రెండు జిల్లాలకు ప్రత్యేక సంఘాలు ఏర్పడటంతో స్థానికంగా ఖో-ఖో క్రీడా కార్యకలాపాలను మరింత సమన్వయంతో నిర్వహించే అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

**పరిశీలకుల నియామకానికి విజ్ఞప్తి**

ఎన్నికల ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా జరిగేలా నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల డిస్ట్రిక్ట్ యూత్ అండ్ స్పోర్ట్స్ కార్యాలయాల నుంచి ఎన్నికల పరిశీలకులను డిప్యూట్ చేయాలని కోరినట్లు తెలిపారు. అలాగే సంబంధిత జిల్లా ఒలింపిక్ అసోసియేషన్లు కూడా ఎన్నికల అధికారులను లేదా పరిశీలకులను నియమించి ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు.

**క్రీడాకారులకు మెరుగైన అవకాశాలు**

నూతన జిల్లాల ప్రకారం ప్రత్యేక ఖో-ఖో అసోసియేషన్లు ఏర్పడటం ద్వారా నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ఖో-ఖో క్రీడ అభివృద్ధికి మరింత ప్రాధాన్యం లభిస్తుందని నిర్వాహకులు తెలిపారు. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి వారికి శిక్షణ, పోటీలు, ఎంపికల్లో మెరుగైన అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక జిల్లా సంఘాలు ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.

ఖో-ఖో క్రీడాకారుల ప్రతిభను వెలికితీసి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ప్రోత్సహించేందుకు సంఘాలు కృషి చేస్తాయని తెలిపారు. రెండు జిల్లాల్లో ఖో-ఖో క్రీడను మరింత విస్తృతంగా అభివృద్ధి చేయడంతో పాటు క్రీడాకారులు, కోచ్‌లు, నిర్వాహకులకు మెరుగైన వేదిక కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. మహమ్మద్ అతికుల్లా ప్రధాన కార్యదర్శి, నిజామాబాద్ జిల్లా ఖో-ఖో అసోసియేషన్

# స్వచ్ఛతే ఆరోగ్యానికి రక్షణ కవచం



బీర్కూర్‌లో ఘనంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు.. పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

**బీర్కూర్, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి):** జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా బీర్కూర్ మండల కేంద్రంలో గురువారం పలు స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడబ్ల్యూ, మల్టీపర్పస్ వర్కర్లను ఘనంగా సన్మానించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో నిరంతరం సేవలందిస్తున్న పారిశుద్ధ్య సిబ్బందిని అభినందించారు. అనంతరం బీర్కూర్ గ్రామంలోని ప్రధాన రహదారులు, పరిసర ప్రాంతాల్లో గ్రామ అధికారులు, గ్రామపంచాయతీ పాలకవర్గం, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులతో కలిసి శుభ్రత కార్యక్రమం చేపట్టారు. రోడ్లపై పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. ప్రజలకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఎమ్మార్వో మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. ఇళ్ల నుంచి వెలువడే చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా గ్రామపంచాయతీ సిబ్బందికి అందించాలని సూచించారు. చెత్తాచెదారం వల్ల కలిగే అనారోగ్య సమస్యలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.పరిశుభ్రమైన వాతావరణం ఉంటే పిల్లలు, పెద్దలు అనేక రకాల వ్యాధులకు దూరంగా ఉండవచ్చని పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమం ఒక్కరోజుకే పరిమితం కాకుండా ప్రతిరోజూ పరిశుభ్రతను పాటించేలా ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. గ్రామ పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్యామల, వైస్ చైర్మన్ యమ రాములు, ఉపసర్పంచ్ పరమేష్, వార్డు సభ్యులు మహేష్, కాజా నవాజ్ ఖాన్, రాహుల్, మధు, నవీన్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు రఫీక్, గ్రామస్తులు బాలకృష్ణ, శశికాంత్, మేకల విట్టల్, కోరి శివకుమార్ యాదవ్, కురి కృష్ణ, చామకూర రాజు, రమేష్, భూమయ్యతో పాటు గ్రామ పెద్దలు, యువకులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# థిమ్మక్‌పల్లిలో ఐకేపీ సెంటర్ ఏర్పాటు

రైతులు, మహిళా సంఘాలకు మరింత చేరువగా ప్రభుత్వ సేవలు

అధిక సంఖ్యలో పాల్గొన్న రైతులు గ్రామస్తులు సర్పంచ్, ఉప సర్పంచ్ హాజరు

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలంలోని థిమ్మక్‌పల్లి గ్రామంలో ఐకేపీ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు, రైతులకు, మహిళా సంఘాల సభ్యులకు వివిధ ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి పథకాలు, స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన సేవలు మరింత చేరువ చేసేందుకు ఐకేపీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఐకేపీ సెంటర్ ఏర్పాటు కార్యక్రమానికి గ్రామంలోని రైతులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో రైతు కమిటీ అధ్యక్షుడు జిన్న బాలయ్య పాల్గొని రైతులకు సంబంధించిన అంశాలపై మాట్లాడారు. గ్రామంలో ఐకేపీ సెంటర్ అందుబాటులోకి రావడం వల్ల రైతులకు, గ్రామీణ ప్రజలకు పలు సేవలు స్థానికంగానే అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు, గ్రామస్తులు ఐకేపీ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**ప్రజాప్రతినిధుల హాజరు**

ఐకేపీ సెంటర్ ఏర్పాటు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ గుర్రాల లక్ష్మి, ఉప సర్పంచ్ గొర్రె పరమేశ్వర్ హాజరయ్యారు. అలాగే గ్రామంలోని వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో ఐకేపీ కేంద్రాలు కీలకంగా పనిచేస్తాయని వారు పేర్కొన్నారు.

**మహిళా సంఘాలకు ప్రయోజనం**

కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలుతో పాటు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. గ్రామీణ మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘాల కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం, సేవలు, శిక్షణ, ఇతర కార్యక్రమాలను గ్రామస్థాయిలోనే తెలుసుకునే అవకాశం ఐకేపీ కేంద్రం ద్వారా లభిస్తుందని తెలిపారు.

**ఐకేపీ అధికారులు, సిబ్బంది పాల్గొనడం**

ఈ కార్యక్రమంలో ఐకేపీకి సంబంధించిన అధికారులు, సిబ్బంది పాల్గొని కేంద్రం నిర్వహణ, గ్రామస్థాయిలో అందించే సేవలు, రైతులు మరియు మహిళా సంఘాలకు అందుబాటులో ఉండే కార్యక్రమాల గురించి వివరించారు. ప్రభుత్వ పథకాలు, గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన



కల్పించడంతో పాటు అవసరమైన సేవలను అందించేందుకు ఐకేపీ కేంద్రం పనిచేస్తుందని తెలిపారు.

ఐకేపీ సెంటర్ ఏర్పాటు కావడంతో గ్రామంలోని రైతులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇకపై పలు ప్రభుత్వ కార్యక్రమాలు, వ్యవసాయ సంబంధిత సమాచారం, మహిళా సంఘాలకు సంబంధించిన కార్యకలాపాల కోసం అవసరమైన సమాచారాన్ని స్థానికంగానే పొందే అవకాశం కలుగుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రాల లక్ష్మి, ఉప సర్పంచ్ గొర్రె పరమేశ్వర్, వార్డు సభ్యులు, రైతు కమిటీ అధ్యక్షుడు జిన్న బాలయ్య, మహిళా సంఘం అధ్యక్షురాలు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు, ఐకేపీ అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# గుడ్ల సరఫరా, కొనుగోలు టెండర్‌పై ప్రీ-బిడ్ సమావేశం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం (ఐడీఓసీ)లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో గుడ్ల సరఫరా, కొనుగోలుకు సంబంధించి టెండర్‌లో పాల్గొనే ఆసక్తి ఉన్న బిడ్డర్లతో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి ప్రీ-బిడ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడ్ల సరఫరా, కొనుగోలుకు సంబంధించిన టెండర్ నిబంధనలు, అర్హతలు, షరతులు, విధివిధానాలు తదితర అంశాలను బిడ్డర్లకు అధికారులు వివరించారు. టెండర్ ప్రక్రియకు సంబంధించి బిడ్డర్లు అడిగిన సందేహాలను అధికారులు నివృత్తి చేసి, నిబంధనల ప్రకారం టెండర్ ప్రక్రియలో పాల్గొనాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ కలెక్టర్‌తో పాటు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, జిల్లా సంక్షేమ అధికారులు, తదితర సంక్షేమ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు మరియు టెండర్‌లో పాల్గొనే ఆసక్తి ఉన్న బిడ్డర్లు పాల్గొన్నారు.

# నయా కిసాన్ గ్రాండ్ షాపింగ్ మాల్ గ్రాండ్ ఓపెనింగ్

నూతన వస్త్ర ప్రియులకు బంపర్ ఆఫర్

**కామారెడ్డి అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లాలో నయా కిసాన్ షాపింగ్ మాల్ ఓపెనింగ్ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్లో ఎస్‌బీసీ ఆఫీస్ పక్కన నయా కిసాన్ షాపింగ్ మాల్లో నూతనంగా మెన్స్ వేర్ మరియు లేడీస్ వేర్ మరియు చిల్డ్రన్స్ వేర్ అన్ని కలిపి ఒకే షో రూమ్ నందు ప్రజలకు అందుబాటులో అక్టోబర్ 2న ఉదయం 10:21 గంటలకు శుభముహూర్తంలో ప్రారంభించనున్నట్లు ధన్పాల్ సూర్యనారాయణ తెలిపారు. అన్ని రకాల వస్త్రాలు సరసమైన ధరలకు లభిస్తాయని, హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే షాపింగ్ చేసుకోవచ్చని తెలిపారు. 67 సంవత్సరాలకు పైగా విశ్వాసం, ఫ్యాషన్ మరియు కుటుంబ బంధాలను వేడుకగా జరుపుకుంటూ, కిసాన్ ఫ్యాషన్ మాల్ కామారెడ్డిలో మరింత పెద్ద ముందడుగు వేస్తోంది. మీకు తెలిసిన, మీరు ఇష్టపడే స్టోర్ నుండి మరింత పెద్ద, వైభవమైన ఫ్యాషన్ గమ్యస్థానంగా, మేము మీకు మరిన్ని కలెక్షన్‌లను,




మరిన్ని ఎంపికలను మరియు మరింత మెరుగైన షాపింగ్ అనుభవాన్ని అందిస్తున్నాము. కామారెడ్డిలో మా కొత్త, మరింత పెద్ద కిసాన్ ఫ్యాషన్ మాల్ మీకు స్వాగతం పలకడానికి సిద్ధంగా ఉంది ఈ ఉత్తేజకరమైన కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తున్నప్పుడు మాతో చేరండి మరియు మునుపెన్నడూ లేని విధంగా ఫ్యాషన్‌ను అనుభవించండి.

**పెద్ద స్టోర్ మరిన్ని కలెక్షన్లు. ఘనమైన వేడుక.**

మీకు మరియు మీ ప్రియమైన వారికి స్వాగతం పలుకుతున్నాము. దసరా దీపావళి సందర్భంగా




ప్రజలు షాపింగ్ మాల్ ను సందర్శించి ఆదరించాలని కోరారు.

# కోటాల్‌పల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

రైతులకు మద్దతు ధర అందేలా కొనుగోళ్లు చేపట్టాలి

సర్పంచ్ ఆకుల శ్యామ్‌కుమార్

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం కోటాల్‌పల్లి గ్రామంలో ఐకేపీ (ఐ కె పి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని గురువారం గ్రామ సర్పంచ్ ఆకుల శ్యామ్‌కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులు



పండించిన ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగించేందుకు నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని కోరారు.

**రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రం**

వరి కోతలు ప్రారంభమైన నేపథ్యంలో గ్రామంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంతో రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చే సమయంలో నాణ్యత ప్రమాణాలు, తేమ తదితర అంశాలను పాటించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు, తూకం, రికార్డుల నిర్వహణ తదితర ప్రక్రియల్లో పారదర్శకత పాటించాలని నిర్వాహకులకు సూచించారు. రైతులకు చెల్లింపులు సకాలంలో జరిగేలా సంబంధిత సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కోరారు.

**రైతుల భాగస్వామ్యంతో ప్రారంభం**

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోపాల్, వీఓఏ అధ్యక్షురాలు లావణ్య, నవ్వ లత, యాధిక, సునిత, దొనకంటి సిద్ధరాములు, పంచాయతీ సెక్రటరీ దేవలక్ష్మి పాల్గొన్నారు. అలాగే గ్రామ రైతులు కల్లూరి రాజయ్య, దొనకంటి శేఖర్, భాను, సీఏ రాజలింగంతో పాటు పలువురు రైతులు, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు మాట్లాడుతూ గ్రామంలోనే వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం వల్ల దూర ప్రాంతాలకు ధాన్యం తరలించే ఇబ్బందులు తగ్గుతాయని, రవాణా ఖర్చులు కూడా ఆదా అవుతాయని తెలిపారు. కొనుగోలు కేంద్రాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

కొల్లూరు, తాడ్కోల్ లో వరి

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**బాన్సువాడ, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి):** రైతులకు అండగా నిలిచి, వారు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించే లక్ష్యంతో బాన్సువాడ నియోజకవర్గంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం బాన్సువాడ సొసైటీ పరిధిలోని కొల్లూరు గ్రామంలో, బుడ్మి సొసైటీ పరిధిలోని తాడ్కోల్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇతర జిల్లాలతో పోలిస్తే బాన్సువాడ నియోజకవర్గంలో యాసంగి వరి ధాన్యం కోతలు ముందుగానే ప్రారంభమయ్యాయని తెలిపారు. రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా, వారు పండించిన ప్రతి గింజను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన నిబంధనల ప్రకారం అర్హత కలిగిన సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.500 ప్రోత్సాహక బోనస్ అందించనున్నట్లు





తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం ఏ-గ్రేడ్ ధాన్యాన్ని క్వింటాలుకు రూ.2,461, కామన్ గ్రేడ్ ధాన్యాన్ని రూ.2,441 చొప్పున కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ముందు శుభ్రం చేసి, పొల్లు లేకుండా, తేమ శాతం 17 శాతంలోపు ఉండేలా సిద్ధం చేసుకోవాలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగా ధాన్యాన్ని తీసుకువస్తే ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించుకోవచ్చని తెలిపారు. రైతులకు కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు








**గర్గుల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**
**48 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేయాలి**
**కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, షెడ్లు, మరుగుదొడ్లు తప్పనిసరి**
**నాణ్యతా ప్రమాణాలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలి**
**కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)** రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరకు సులభంగా విక్రయించుకునేలా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించిన ఆయన, రైతులకు అందుతున్న సౌకర్యాలు, ధాన్యం నాణ్యతా ప్రమాణాలు, కొనుగోలు ప్రక్రియ, చెల్లింపుల విధానం తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.
ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు తమ పంటను తీసుకువచ్చిన సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. రైతులు గంటల తరబడి ఇబ్బందులు పడకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని, కేంద్రాల్లో అవసరమైన సిబ్బంది, పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండాలి**

కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలను తప్పనిసరిగా కల్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎండ, వర్షాల నుంచి రైతులకు రక్షణ కల్పించేలా షెడ్లు, తాగునీటి సదుపాయం, తాత్కాలిక మరుగుదొడ్లు వంటి ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైతులు తమ ధాన్యాన్ని తీసుకువచ్చిన తర్వాత ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా కొనుగోలు కేంద్రాలను సౌకర్యవంతంగా నిర్వహించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వ, తూకం, నాణ్యత పరిశీలన, ఆన్‌లైన్ నమోదు తదితర ప్రక్రియలు సక్రమంగా జరిగేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. రైతులకు అందుబాటులో ఉండేలా సిబ్బంది విధులు నిర్వహించాలని, సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

**నాణ్యతా ప్రమాణాలపై స్పష్టమైన సమాచారం**

సన్న రకం ధాన్యం కొనుగోలుకు సంబంధించిన నాణ్యతా ప్రమాణాలను రైతులకు ముందుగానే తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ధాన్యంలో తేమ శాతం, శుభ్రత, నాణ్యతా ప్రమాణాలు తదితర అంశాలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం నాణ్యతా ప్రమాణాలు, కొనుగోలు విధానం, రైతులు పాటించాల్సిన నిబంధనలు, ఫిర్యాదుల పరిష్కారం కోసం సంప్రదించాల్సిన అధికారుల ఫోన్ నంబర్లతో కూడిన ఫ్లెక్సీలను స్పష్టంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైతులకు సమాచారం అందుబాటులో ఉండటం వల్ల కొనుగోలు ప్రక్రియలో అపోహలు, అనవసర ఇబ్బందులు తగ్గుతాయని తెలిపారు.

**48 గంటల్లోనే రైతులకు చెల్లింపులు**

రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన అనంతరం చెల్లింపుల విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి 48 గంటల్లోపు రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ అయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.
ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ప్రతి దశ పారదర్శకంగా ఉండాలని, రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్నా సిబ్బంది వెంటనే సమాధానం ఇవ్వాలని సూచించారు. రైతులు తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకునేలా వారికి అవసరమైన సహకారం అందించాలని తెలిపారు.

**సిబ్బందికి ఇప్పటికే శిక్షణ**

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బందికి ఇప్పటికే అవసరమైన శిక్షణ అందించినట్లు అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ధాన్యం కొనుగోలు విధానం, నాణ్యతా ప్రమాణాల పరిశీలన, తూకం, ఆన్‌లైన్ నమోదు, రైతుల వివరాల నమోదు, చెల్లింపుల ప్రక్రియ తదితర అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది రైతులతో మర్యాదగా వ్యవహరిస్తూ, కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే ఉన్నతాధికారుల దృష్టికి వెంటనే తీసుకువచ్చి పరిష్కరించాలని ఆదేశించారు.

**ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి**

జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన పరికరాలు, సిబ్బంది, మౌలిక వసతులు తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల సమయంలో రైతుల నుంచి ఫిర్యాదులు రాకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని...

# విద్యార్థుల కంటి సమస్యలకు ఉచితం

**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి)** ప్రత్యేక వైద్య సేవలు 46 మంది విద్యార్థులకు ప్రత్యేక చికిత్సలు, శస్త్రచికిత్సలకు ఏర్పాట్లు కామారెడ్డి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం ద్వారా పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన కంటి పరీక్షల్లో గుర్తించిన వివిధ కంటి సమస్యలకు సంబంధించి గురువారం దోమకొండ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పాఠశాలల్లో నిర్వహించిన కంటి పరీక్షల ద్వారా మెల్లకన్ను, కంటి రెప్ప మూతపడటం తదితర సమస్యలు ఉన్న విద్యార్థులను గుర్తించారు. వారికి అవసరమైన ప్రత్యేక వైద్య చికిత్సలు, శస్త్రచికిత్సలు అందించేందుకు హైదరాబాద్‌లోని పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్య నిపుణుల సహకారంతో ప్రత్యేక స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో 46 మంది విద్యార్థులను ప్రత్యేక వైద్య చికిత్సలు, శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు.ఎంపికైన విద్యార్థులను హైదరాబాద్‌లోని పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించేందుకు ఉచిత రవాణా సదుపాయం కల్పించి, అవసరమైన వైద్య సేవలు ఉచితంగా అందించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రత్యేక కంటి వైద్య శిబిరాన్ని






సందర్శించి విద్యార్థులకు అందుతున్న వైద్య సేవలు, నిర్వహిస్తున్న పరీక్షలు, అవసరమైన శస్త్రచికిత్సల వివరాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. సాధారణంగా రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు వ్యయం అయ్యే ప్రత్యేక వైద్య సేవలు, శస్త్రచికిత్సలను విద్యార్థులకు ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకోవడం అభినందనీయమని తెలిపారు. విద్యార్థుల్లో కంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి సకాలంలో చికిత్స అందించడం ద్వారా వారి విద్యాభ్యాసంతో పాటు భవిష్యత్‌లో మెరుగైన దృష్టిని కల్పించవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాల స్థాయిలో కంటి పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించి, అవసరమైన విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థులకు ఉచితంగా ప్రత్యేక వైద్య సేవలు, శస్త్రచికిత్సలు అందించేందుకు సహకరిస్తున్న జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీనివాస్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, వైద్య సిబ్బంది, పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్య నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలకు పరామర్శ

**కామారెడ్డి టౌన్ అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి)** బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్.కామారెడ్డి పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో, అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన వారి కుటుంబాలను తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ గురువారం పరామర్శించారు. కామారెడ్డి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిట్టి మెల్ల విష్ణు తల్లి ఇటీవల అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని మహమ్మద్ అలీ షబ్బీర్ పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ ఘటన పై పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకుని సమగ్ర దర్యాప్తు చేపట్టి, బాధ్యులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కామారెడ్డి--సిరిసిల్ల రోడ్డులోని క్లాసిక్ ఫంక్షన్ హాల్ యజమాని నవాబు అనారోగ్యంతో మృతి చెందడంతో కుటుంబాన్ని కూడా షబ్బీర్ అలీ పరామర్శించారు.అనంతరం కామారెడ్డి పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రామ్మోహన్ తల్లి కాల మరణం చెందగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ విషాద సమయంలో వారికి తన



అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ,ప్రజలకు కష్టకాలంలో అండగా నిలవడం తన బాధ్యత అని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.





## కోమటిపల్లిలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజా జ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 1** లింగంపేట మండలంలోని కోమటిపల్లి గ్రామంలో ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం సర్పంచ్ బాలు ప్రారంభించారు, ఆయన మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోద్దని సూచించారు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాలు, ఏపిఎం వినోద్, గ్రామస్తులు పాల్గొన్నారు

## ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండలంలోని గిద్ద గ్రామంలో ఇటీవల అకాల మరణానికి గురైన దుబ్బాక లచ్చవ్వ కుటుంబానికి ఎంఆర్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబానికి ప్రభుత్వ ఆదుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు మొట్రాస్ ఎల్లయ్య, ఏనగుర్తి రాజనర్సయ్య, సుద్దాల బాలరాజు, కాస్తరి శైలేష్, సభ్యులు, దుబ్బాక సంజీవ్, దుబ్బాక నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో మేక మృతి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండలంలోని రెడ్డిపేట పరిధిలోని స్కూల్ తండా గ్రామ పంచాయతీలో విద్యుత్ షాక్ తో మేక మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.తండాకు చెందిన గంగావత్ సీతారాం నాయక్ కు చెందిన మేక మేత తింటు చెట్ల ఆకులు తింటూ ట్రాన్స్ ఫార్మర్ దగ్గరకు వెళ్ళి తింటుండగా కరెంట్ వైర్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు బాధితుడు సీతారాం నాయక్ తెలిపారు.



## భవాని పేటలో మరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజా జ్యోతి లింగంపేట్ అక్టోబర్ 1** లింగంపేట మండలం భవానిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధ్యక్షుడు దేవేందర్రెడ్డి కార్యదర్శి, పెంటయ్య, ప్రారంభించారు వారు మాట్లాడుతూ రైతుల ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందేలా కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, దళారులకు ధాన్యాన్ని విక్రయించి మోసపోవద్దని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల సురేందర్, ఉప సర్పంచ్ సాయిలు, వార్డు సభ్యులు, రైతులు, పాల్గొన్నారు.

## నల్లమడుగు గ్రామపంచాయతీ పరిధిలో వడ్ల కొనుగోలు కేంద్ర ప్రారంభం



**ప్రజా జ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 1** లింగంపేట మండలం నల్లమడుగు గ్రామపంచాయతీలో ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రమేష్ మాట్లాడుతూ దళారులకు ధాన్యం విక్రయించద్దని విక్రయించి మోసపోవద్దని అన్నారు,ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు ఈ కార్యక్రమంలోనల్లమడుగు షరీఫ్, ఆంజనేయులు మరియు పాలకవర్గం, గ్రామస్తులు పాల్గొన్నారు

# అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలకు పరామర్శ





**కామారెడ్డి టౌన్ అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి)** బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్.కామారెడ్డి పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో, అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన వారి కుటుంబాలను తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ గురువారం పరామర్శించారు.కామారెడ్డి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిట్టి మెల్ల విష్ణు తల్లి ఇటీవల అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని మహమ్మద్ అలీ షబ్బీర్ పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ ఘటన పై పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకుని సమగ్ర దర్యాప్తు చేపట్టి, బాధ్యులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కామారెడ్డి–-సిరిసిల్ల రోడ్డులోని క్లాసిక్ ఫంక్షన్ హాల్ యజమాని నవాబు అనారోగ్యంతో మృతి చెందడంతో కుటుంబాన్ని కూడా షబ్బీర్ అలీ పరామర్శించారు.అనంతరం కామారెడ్డి పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రామ్మోహన్ తల్లి కాలమరణం చెందగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ విషాద సమయంలో వారికి తన అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ,ప్రజలకు కష్టకాలంలో అండగా నిలవడం తన బాధ్యత అని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

# దళారుల బారిన పడొద్దు.. ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించండి!

రైతులకు సీఈఓ సూచన.. బీర్కూర్ పరిధిలో నాలుగు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం




**బీర్కూర్, అక్టోబర్ 1 ( ప్రజాజ్యోతి):** రైతులు దళారుల బారిన పడి తమ పంటను తక్కువ ధరకు విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే పంటను విక్రయించి మద్దతు ధర పొందాలని సీఈఓ సూచించారు. రైతులు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర లభించేలా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. బీర్కూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని బీర్కూర్, బరంగేడ్గి, కిష్టాపూర్, చించొల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన రైతులు తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని అధికారులు సూచించారు.

**దళారులను నమ్మి మోసపోవద్దు**

వరి కోతలు ప్రారంభమైన నేపథ్యంలో గ్రామాల్లో దళారులు రైతులను సంప్రదించే అవకాశం ఉందని, వారి మాటలు నమ్మి తొందరపడి ధాన్యాన్ని తక్కువ ధరకు విక్రయించవద్దని సూచించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించడం ద్వారా రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర లభించే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ముందు నాణ్యత, తేమ తదితర అంశాలను పరిశీలించుకోవాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. రైతులు తమ పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ నిబంధనల ప్రకారం విక్రయించుకోవాలని కోరారు.

**రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు**

బీర్కూర్ సహకార సంఘం పరిధిలో నాలుగు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కావడంతో ఆయా గ్రామాల రైతులకు పంట విక్రయానికి సౌకర్యం కలిగింది. గ్రామానికి సమీపంలోనే కొనుగోలు కేంద్రం అందుబాటులో ఉండటంతో రైతులు దూర ప్రాంతాలకు ధాన్యాన్ని తరలించే ఇబ్బందులు తగ్గనున్నాయి. పంటను దళారులకు కాకుండా ప్రభుత్వ కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించడం ద్వారా రైతులు తమ శ్రమకు తగిన ప్రతిఫలం పొందేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. రైతుల నుంచి ధాన్యం సేకరణలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్, సహకార సంఘం అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, ఏఎంసీ డైరెక్టర్లు, సహకార సంఘం డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, సంఘ కార్యదర్శి, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోషణ మాసం సంపూర్ణ ఆరోగ్యానికి పోషకాహారం




జాతీయ తొమ్మిదవ పోషక మాసం
ఐసిడిఎస్, సిడిపిఓ సుజాత

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01(ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండలం అన్నారం రైతు వేదిక ప్రాంగణంలో గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలతో వారి సిబ్బందితో పాటు లబ్ధిదారులకు కార్యక్రమానికి విచ్చేసిన గర్భిణీ స్త్రీలకు సాంప్రదాయబద్ధంగా శ్రీమంతాల వేడుకను నిర్వహించి, పౌష్టికాహార కిట్లను అందించారు. పోషణ్ అభియాన్ ప్రతిజ్ఞ, హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు గిరిజన తండా ప్రజలందరితో పోషణ్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

**పౌష్టికాహార ప్రదర్శన...!**

స్థానిక అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో లభించే పోషక విలువల వలన రక్తహీనతను తగ్గించవచ్చని అవగాహన ప్రదర్శనను ఏర్పాటు చేశారు. పాల్గొన్న ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు కామారెడ్డి మండల ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.అన్నారం గ్రామ సర్పంచ్, గొడుగు మర్రి తండా సర్పంచ్,ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, స్థానిక పి.హెచ్.సి డాక్టర్, ఏ.ఎన్.ఎం లు,ఆశా కార్యకర్తలు, ఐ.సి.డి.ఎస్ సూపర్ వైజర్లు ఉమాదేవి,జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు అన్నారం మరియు పరిసర తండాల ప్రజల భాగస్వామ్యంతో, అందరి హర్షధ్వానాల మధ్య ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. గ్రామీణ స్థాయి లో పోషకాహార లోపాన్ని నిర్మూలించడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని ఐసిడిఎస్ సిబ్బంది, అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# గ్రామ అభివృద్ధికి అందరి సహకారం అవసరం



గ్రామ సభలో సర్పంచ్ ఖానాపూరే శ్రీనివాస్

**జుక్కల్, అక్టోబర్ 1( ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని డోన్‌గావ్ గ్రామంలో గురువారం గ్రామ సభ నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన ఈ గ్రామ సభకు సర్పంచ్ ఖానాపూరే శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. గ్రామ అభివృద్ధి, ఉపాధి హామీ పనులు, స్థానిక సమస్యలపై సభలో చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఖానాపూరే శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందాలంటే ప్రజలందరూ భాగస్వాములై సహకరించాలని కోరారు. గ్రామ ప్రజల సహకారంతోనే అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లగలమన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. అనంతరం ఏపీవో తులసిరామ్ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి కుటుంబం ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే ప్రజలు వాటిని సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లడంతో పాటు సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. గ్రామ సభలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలు, అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలపై చర్చించారు. గ్రామ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు ప్రజల సూచనలు, సహకారం ఎంతో ముఖ్యమని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ హనుమగొండ, పంచాయతీ కార్యదర్శి నాగనాథ్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు లింగంపేట విద్యార్థిని ఎంపిక



**ప్రజా జ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 1** లింగంపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్) 9వ తరగతి విద్యార్థిని అవంతి రాష్ట్రస్థాయి జూనియర్ నెట్ బాల్ పోటీలకు ఎంపికైంది, ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఈ ఘనత సాధించినట్లు హెచ్ఎం శోభారాణి తెలిపారు ఈనెలాఖరులో కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలు అవంతి జిల్లా జట్టు తరఫున పాల్గొననుంది,

# మహిళా అధ్యక్షురాలిగా కమ్మరి సావిత్రి నియామకం



1 లింగంపేట్ మండల పరిధిలో తెలంగాణ రక్షణ సేన పార్టీ మహిళ అధ్యక్షురాలిగా బోనాల గ్రామానికి చెందిన కమ్మరి సావిత్రి నియమించినట్లు మండల అధ్యక్షుడు పోకల సాయిరాం తెలిపారు తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్ పార్టీ ఇన్చార్జ్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ నియామకం జరిగినట్లు ఆయన పేర్కొన్నారు ఈ సందర్భంగా పార్టీ నాయకులు కమ్మరి సావిత్రికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు ప్రతాపరెడ్డి, జైల్ సింగ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బ్యాగరి సాయిలు, తదితరులు పాల్గొన్నారు

# ముదిరాజ్ యువజన దుర్గామాత నూతన కమిటీ ఎన్నిక

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి ముదిరాజ్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కమిటీ అధ్యక్షులుగా దండబోయిన సంజీవ్, ఉపాధ్యక్షులుగా బిపేట నరేందర్, చక్రబోయిన సాయిలు, జనరల్ సెక్రటరీగా భూంపల్లి భాస్కర్, జాయింట్ సెక్రటరీగా బండ్ల భరత్, కోశాధికారిగా గుర్జకుంట నర్సింహులు ఎన్నికయ్యారు.అలాగే సలహాదారులుగా బైండ్ల గంగాధర్, బండకింది రమేష్, బండ్ల బాలేష్, ఉసికే స్వామి, దేమే సురేష్, నగరం నర్సింలు, ఉసికే పెద్దోళ్ల రాజేందర్, దండబోయిన నర్సింలు, గోపురం లింబాద్రిలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించడంతో పాటు ముదిరాజ్ యువతలో ఐక్యత, సేవాభావం మరియు సామాజిక చైతన్యాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ యువజన సంఘ సభ్యులు, పెద్దలు మరియు యువకులు పాల్గొన్నారు.

# డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజా జ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 1** లింగంపేట మండలంలోని పోల్కంపేట్ గ్రామపంచాయతీలో ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ దివిటి రమేష్ మాట్లాడుతూ దళారులకు ధాన్యం విక్రయించద్దని విక్రయించి మోసపోవద్దని అన్నారు,ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే విక్రయించాలని కోరారు సర్పంచ్ దివిటి రమేష్ తో పాటు సెక్రటరీ, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్స్, డ్వాక్రా ప్రెసిడెంట్, సీసీలు,, సిఏలు, అధికారులు, రైతులు, వివిధ పార్టీ నాయకులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు,.

# పోషకాహారంపై అవగాహనే పోషణ మాసం లక్ష్యం

రైతునగర్‌లో 9వ పోషణ మాసం కార్యక్రమం..

గర్భిణులు, మహిళలకు అవగాహన

**బీర్కూర్, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి):** గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణతో పాటు పౌష్టికాహారం ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించడమే పోషణ మాసం ప్రధాన లక్ష్యమని సీడీపీఓ సంధ్య అన్నారు. బీర్కూర్ మండలం రైతునగర్ గ్రామంలో గురువారం 9వ పోషణ మాసం కార్యక్రమాన్ని మండల స్థాయిలో నిర్వహించారు.

సీడీపీఓ సంధ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, తల్లీబిడ్డల ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. గర్భధారణ సమయంలో తల్లి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు, శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు అవసరమైన పోషకాలను అందించాల్సిన అవసరాన్ని వివరించారు.

పోషకాహార లోపం కారణంగా చిన్నారులు, మహిళలు ఎదుర్కొనే సమస్యలను నివారించేందుకు రోజువారీ ఆహారంలో పోషక విలువలు కలిగిన పదార్థాలను చేర్చుకోవాలని



సూచించారు. ఆకుకూరలు, కూరగాయలు, పప్పులు, చిరుధాన్యాలు, పండ్లు తదితర పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లల ఎదుగుదలను ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, అవసరమైన పోషకాహారం అందించడంలో తల్లిదండ్రులు




ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. పోషణ మాసం సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో పోషకాహారంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ప్రజల్లో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పెంపొందించవచ్చని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, సూపర్‌వైజర్, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు, మహిళలు, ఇతర సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# 108 సేవల్లో కామారెడ్డి జిల్లా ప్రథమ స్థానం

బదిలీపై వెళ్తున్న ప్రోగ్రాం మేనేజర్ జనార్దన్‌కు ఘన వీడ్కోలు

నూతన ప్రోగ్రాం మేనేజర్ సంపత్‌కు ఆత్మీయ స్వాగతం

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)** అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ వైద్య సహాయం అందించడంలో 108 అంబులెన్స్ సేవలు కీలకపాత్ర పోషిస్తున్నాయని 108 ఉద్యోగులు పేర్కొన్నారు. ఈ సేవలను సమర్థవంతంగా నిర్వహించడంలో అధికారులు, ప్రోగ్రాం మేనేజర్లు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడం ఎంతో ముఖ్యమని అన్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి నిజామాబాద్ క్లస్టర్ పరిధిలో కామారెడ్డి జిల్లా 108 సేవలకు గత 10 నెలలుగా ప్రోగ్రాం మేనేజర్‌గా సేవలందించిన జనార్దన్ మంచిర్యాల జిల్లా ప్రోగ్రాం మేనేజర్‌గా బదిలీపై వెళ్తున్న సందర్భంగా కామారెడ్డి జిల్లా 108 ఉద్యోగులు ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జనార్దన్‌ను ఉద్యోగులు శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. గత పది నెలల కాలంలో కామారెడ్డి జిల్లాలో 108 అత్యవసర సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆయన అందించిన సహకారాన్ని ఉద్యోగులు గుర్తు చేసుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సకాలంలో వైద్య సహాయం అందేలా సిబ్బందికి మార్గనిర్దేశం చేస్తూ సేవల నాణ్యతను మెరుగుపరిచేందుకు కృషి చేశారని తెలిపారు.

**రాష్ట్రంలో ప్రథమ స్థానంలో కామారెడ్డి**

ప్రోగ్రాం మేనేజర్ జనార్దన్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా 108 అత్యవసర సేవల్లో చురుకైన పనితీరును కనబరిచి తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవడం గర్వకారణమని ఉద్యోగులు పేర్కొన్నారు. అత్యవసర కాల్స్‌కు స్పందించడం,



బాధితులను సకాలంలో ఆసుపత్రులకు తరలించడం, సిబ్బంది పనితీరును సమన్వయం చేయడం వంటి అంశాల్లో నిరంతరం పర్యవేక్షణ కొనసాగించారని తెలిపారు. సిబ్బందికి ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు అందిస్తూ సేవలను మరింత మెరుగుపరిచేందుకు కృషి చేశారని అన్నారు.

అదేవిధంగా ఉద్యోగులతో స్నేహపూర్వకంగా మెలుగుతూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు చొరవ చూపారని, సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పని చేశారని ఉద్యోగులు తెలిపారు. జనార్దన్ భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

**నూతన ప్రోగ్రాం మేనేజర్‌కు స్వాగతం**

ఉమ్మడి నిజామాబాద్ క్లస్టర్ పరిధిలో కామారెడ్డి, నిర్మల్ జిల్లాల ప్రోగ్రాం మేనేజర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించనున్న సంపత్‌కు కూడా ఉద్యోగులు ఘనంగా స్వాగతం పలికారు.



సంపత్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాతో సన్మానించారు. 108 అత్యవసర సేవలను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో నూతన ప్రోగ్రాం మేనేజర్‌కు ఉద్యోగులు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ప్రజలకు అత్యవసర సమయాల్లో 108 సేవలు అందుబాటులో ఉండేలా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, జిల్లాలో 108 సేవలకు మరింత గుర్తింపు తీసుకురావాలని ఉద్యోగులు ఆకాంక్షించారు. నూతన బాధ్యతలు స్వీకరించనున్న సంపత్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ తిరుపతి, 102, 1962, మార్చురీ పైలట్లు, ఈఎంటీలు, పైలట్లు, 108 సిబ్బంది తదితరులు పాల్గొని బదిలీపై వెళ్తున్న జనార్దన్‌కు వీడ్కోలు పలికి, నూతన ప్రోగ్రాం మేనేజర్ సంపత్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# ది చెన్నై గ్రాండ్ షాపింగ్ మాల్ ఓపెనింగ్

షాపింగ్ మాల్ ఓపెనింగ్ సినీ తార యాక్టర్

శ్రీముఖి ముఖ్య అతిథి




**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లాలో చెన్నై షాపింగ్ మాల్ ఓపెనింగ్ ఈనెల రెండు తారీకు శుక్రవారం ఎల్ఐసి ఆఫీస్ ఎదురు గా ది చెన్నై షాపింగ్ మాల్లో నూతనంగా మెన్స్ వేర్ మరియు లేడీస్ వేర్ మరియు చిల్డ్రన్స్ వేర్ అన్ని కలిపి ఒకే షోరూమ్ నందు ప్రజలకు అందుబాటులో అక్టోబర్ 2న ఉదయం 10:21 గంటలకు శుభముహూర్తంలో సినీ తార యాక్టర్ శ్రీముఖి ముఖ్యఅతిథిగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. అందరికీ అందుబాటులో నాణ్యమైన వస్త్రాలు అందించడమే చెన్నై షాపింగ్ మాల్ యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

# రాఘవపూర్‌కు బస్సు సౌకర్యం కల్పించాలి



విద్యార్థులు, తల్లిదండ్రుల ధర్నా..

ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం రాఘవపూర్ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులు గత రెండు రోజులుగా ధర్నా నిర్వహిస్తున్నారు. గ్రామానికి సరైన ప్రజా రవాణా సౌకర్యం లేకపోవడంతో ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం గ్రామ సర్పంచ్ ఎడ్ల వీనిల నరేష్, ఉపసర్పంచ్ నరేష్ ఆధ్వర్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులు కలిసి ఆర్టీసీ డిపో మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. రాఘవపూర్ గ్రామానికి క్రమం తప్పకుండా ఆర్టీసీ బస్సు నడిపించాలని వినతిపత్రంలో కోరారు. గ్రామం నుంచి ప్రతిరోజూ అనేక మంది విద్యార్థులు కామారెడ్డి పట్టణంలోని పాఠశాలలు, కళాశాలలకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోందని, దీంతో విద్యార్థులపై అదనపు ఆర్థిక భారం పడుతోందని తల్లిదండ్రులు పేర్కొన్నారు. సమయానికి రవాణా సౌకర్యం లేక విద్యార్థులు విద్యాసంస్థలకు చేరుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాఘవపూర్ గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఉదయం, సాయంత్రం వేళల్లోనైనా ఆర్టీసీ బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలని సర్పంచ్, ఉపసర్పంచ్, విద్యార్థులు, తల్లిదండ్రులు కోరారు. గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించే వరకు తమ ఆందోళనను కొనసాగిస్తామని వారు తెలిపారు. గ్రామ ప్రజలు, విద్యార్థుల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని అధికారులు వెంటనే స్పందించి రాఘవపూర్‌కు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# గూడెంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



రైతులకు మద్దతు ధర అందేలా కొనుగోళ్లు చేపట్టాలి

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం గూడెం గ్రామంలో గురువారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ధాన్యం సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో గ్రామ రైతులకు అందుబాటులో ఉండేలా కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ధాన్యం నాణ్యత, తేమ తదితర అంశాలను పరిశీలించి నిబంధనల ప్రకారం కొనుగోళ్లు చేపట్టాలని తెలిపారు. గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్ మాట్లాడుతూ గూడెం గ్రామ రైతులకు వడ్ల కొనుగోలు కేంద్రం అందుబాటులోకి రావడం ఎంతో ఉపయోగకరమన్నారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రం వద్ద తాగునీరు, ధాన్యం నిల్వ, తూకం తదితర సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభంతో గూడెం గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల రైతులకు రవాణా భారం తగ్గడంతో పాటు, ధాన్యాన్ని సకాలంలో విక్రయించుకునే అవకాశం కలుగుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు. కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీసీ గంగారెడ్డి, గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, గ్రామ ప్రజలు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇస్రోజువాడిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

రైతులకు కొనుగోళ్లలో ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు

రెండు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మార్కౌట్





**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం ఇస్రోజువాడి గ్రామంలో రైతుల సౌకర్యార్థం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. పంట చేతికొచ్చిన సమయంలో రైతులు తమ ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధరకు విక్రయించుకునే అవకాశం కల్పించేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిందం మల్లేశ్, ఉపసర్పంచ్ సిద్ధం స్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



ఈ సందర్భంగా గ్రామంలోని రైతులకు ధాన్యం విక్రయించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని నాయకులు సూచించారు. రైతులు తమ ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా తీసుకువచ్చి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులకు అందుబాటులో ఉండేలా కొనుగోళ్ల ప్రక్రియను సక్రమంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రెండు ఇందిరమ్మ ఇళ్లకు మార్కౌట్ అదేవిధంగా ఇస్రోజువాడి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా అర్హులైన ఇద్దరు లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణానికి మార్కౌట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. లబ్ధిదారులకు మంజూరైన ఇళ్ల నిర్మాణ పనులను నిబంధనల ప్రకారం ప్రారంభించేందుకు స్థలాలను పరిశీలించి మార్కౌట్ ఇచ్చారు. గ్రామంలో అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేసే దిశగా ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలును కొనసాగిస్తున్నామని గ్రామ ప్రజాప్రతినిధులు తెలిపారు. గ్రామంలో అర్హత కలిగిన లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని సర్పంచ్ చిందం మల్లేశ్ తెలిపారు. రైతులకు ధాన్యం కొనుగోలు సౌకర్యం కల్పించడంతో పాటు, పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సహకారం అందించేలా గ్రామపంచాయతీ తరఫున చర్యలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. పలువురి పాల్గొనడం కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్లి పెద్ద మనెవ్వ, షేక్ అజీజ్, లోకోటి మోహన్ రావు, దుబ్బాక సంతోష్, కనకంటి లక్ష్మి, కొత్త బాలమణి, కొప్పుల సాయవ్వ, మదాని నవీన్ కుమార్, చెట్కూరి ప్రణీత్ కుమార్ పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోకోటి సుదర్శన్ రావు, పీఏసీఎస్ డైరెక్టర్ కనుకంటి చిన్న సాయిలు, గ్రామపంచాయతీ కార్యదర్శి రవీందర్ రావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు యమునాబాయి, చిన్న సాయిలు, దుబ్బాక స్వామి, చెట్కూరి అశోక్, మనెవ్వ హాజరయ్యారు. అలాగే గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు కొత్త రాజు, బుల్లె బాలమల్లు, పద్మారెడ్డి, కడారి మల్లేశ్, మాజీ డైరెక్టర్ పోశయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో రైతులు, పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు.

# పలు గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభం





**గాంధారి, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి )**గాంధారి మండలంలోని పలు గ్రామాల్లో గురువారం వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. గాంధారి మండల కేంద్రంతో పాటు గుర్జాల్, మతుసంగం, పేట్‌సంగం, పోతంగల్ కలాన్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను గాంధారి సొసైటీ చైర్మన్ పెద్దభూరి సాయికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన వడ్లను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ నిబంధనల ప్రకారం విక్రయించుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్లు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్, ఉప సర్పంచ్ ఉదల్‌సింగ్, ఏఎంసీ చైర్మన్ బండారి పరమేష్, గాంధారి సర్పంచ్ మమ్మాయి రేణుక--సంజీవ్ యాదవ్, సొసైటీ డైరెక్టర్లు గాండ్ల లక్ష్మణ్, గణపతి, రాథోడ్ నెహ్రూ , ఉప సర్పంచ్ - భాస్కర్‌గౌడ్, సర్పంచ్-వందన--బల్వంత్‌రావు, సర్పంచ్ రవినాయక్, మాజీ ఎంపీటీసీ రాములు, సొసైటీ సీఈఓ గాండ్ల సాయిలు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నేరల్‌లో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం




**గాంధారి, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి )**గాంధారి మండలంలోని నేరల్ గ్రామంలో గురువారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యాన్ని దళారుల ప్రమేయం లేకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాథోడ్ దేవిసింగ్, ఉప సర్పంచ్ ఆల్ల చిన్న సాయిలు, గ్రామ మహిళా అధ్యక్షురాలు ఖైరున్నిసా బేగం, పంచాయతీ కార్యదర్శి రేణుక, ఐకేపీ సీఏ ఆల్ల విమల, గ్రామ పెద్దలు ఎస్.కే. అబ్బు, సీహెచ్. భాస్కర్, బక్కరాజయ్యతో పాటు మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం







రైతులకు అందుబాటులో కొనుగోలు సౌకర్యం..

విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ

గ్రామ అభివృద్ధిలో భాగంగా శ్రమదానం..

పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి)**కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామంలో గురువారం పలు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. రైతులకు ఉపయోగకరంగా ఉండేలా గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడంతో పాటు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఒకేరోజు రైతులు, విద్యార్థులు, మహిళా సంఘాలు, గ్రామ ప్రజలకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించడంతో గ్రామంలో సందడి నెలకొంది.

**రైతులకు అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రం**

వరి కోతలు ప్రారంభమైన నేపథ్యంలో రైతులు తమ పంటను విక్రయించేందుకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఉగ్రవాయి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రం ద్వారా రైతులకు ధాన్యం విక్రయ ప్రక్రియ సులభతరం కానుంది. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వ నిబంధనల ప్రకారం విక్రయించుకోవాలని నిర్వాహకులు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా సంబంధిత సిబ్బంది సహకరించాలని కోరారు.

**విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ**

గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరై చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఈ సందర్భంగా గ్రామ పెద్దలు సూచించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి గ్రామస్థులు కూడా తమవంతు సహకారం అందించాలని తెలిపారు.

**పరిశుభ్రత కోసం శ్రమదానం**

గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచే ఉద్దేశంతో శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్థాలను తొలగిస్తూ పరిసరాలను శుభ్రం చేశారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ఒక్కరి బాధ్యత కాదని, ప్రతి కుటుంబం తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. పారిశుద్ధ్యం పాటించడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ప్రజలు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, యువత, విద్యార్థులు సమష్టిగా పనిచేస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చని ఈ సందర్భంగా పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా గ్రామంలో అవసరమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ మహేష్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. రైతులు, విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.

# ఇస్రోజువాడిలో ఘనంగా వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం







రైతులకు అండగా ఇందిరమ్మ కమిటీ..

రెండు ఇందిరమ్మ ఇళ్లకు మార్కౌట్

ఇచ్చిన మాట ప్రకారం పేద కుటుంబాలకు సొంతింటి కల సాకారం చేస్తాం

రైతులు, పేదల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని వెల్లడి

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం ఇస్రోజువాడి గ్రామంలో రైతులకు మరింత చేరువగా ధాన్యం కొనుగోలు సేవలు అందించేందుకు ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. వరి కోతలు ప్రారంభమైన నేపథ్యంలో రైతులు తమ పంటను దళారులకు తక్కువ ధరకు విక్రయించకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం ద్వారా విక్రయించుకునే అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కొనుగోలు కేంద్రం ప్రారంభంతో గ్రామ రైతులకు ధాన్యం విక్రయానికి స్థానికంగానే సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్, వ్యవసాయ కమిటీ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి ముఖ్యంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పంట విక్రయ సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రం ద్వారా అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రం**

గ్రామంలోనే వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు కావడంతో ఇస్రోజువాడి గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల రైతులకు కూడా ప్రయోజనం కలగనుంది. పంటను విక్రయించేందుకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే ధాన్యాన్ని తీసుకువచ్చే అవకాశం ఏర్పడింది. రైతులకు గిట్టుబాటు ధర, తూకం, ధాన్యం నాణ్యత పరిశీలన, కొనుగోలు ప్రక్రియ తదితర అంశాల్లో ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటామని కమిటీ సభ్యులు తెలిపారు.

రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చే సమయంలో అవసరమైన పత్రాలు, వివరాలతో రావాలని, కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి సమస్యలు ఎదురైనా సంబంధిత కమిటీ సభ్యుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. రైతుల పంటకు సంబంధించి పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ కొనసాగించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఐరెండు కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల మార్కౌట్

వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభంతో పాటు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా రెండు అర్హులైన కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం కోసం మార్కౌట్ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎంపికైన లబ్ధిదారుల ఇంటి స్థలాలను పరిశీలించి, నిర్మాణ పనులకు అనుగుణంగా మార్కౌట్ ఇవ్వడం జరిగింది.

ఎన్నో సంవత్సరాలుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంత ఇంటి కల నెరవేరే అవకాశం కలిగిందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణ ప్రక్రియను సంబంధిత శాఖల సూచనల మేరకు ముందుకు తీసుకెళ్లాలని లబ్ధిదారులకు సూచించారు.

**ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్న ఇందిరమ్మ కమిటీ**

గ్రామంలోని అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడడంతో పాటు, ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ఇందిరమ్మ కమిటీ ముందుకు సాగుతోందని కమిటీ సభ్యులు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అవసరాలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా సహకరించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మార్కౌట్ పొందిన కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. తమ సొంతింటి కల నెరవేరే దిశగా అడుగు పడటంతో సంతోషంగా ఉందని తెలిపారు. తమ కుటుంబాలకు సహకరిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

**రైతులు, పేదల సంక్షేమానికి ప్రాధాన్యం**

గ్రామంలో ఒకే కార్యక్రమంలో రైతులకు సంబంధించిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడంతో పాటు పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మార్కౌట్ ఇవ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది. రైతులకు పంట విక్రయ సౌకర్యం, పేదలకు సొంతింటి సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా గ్రామంలో సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తామని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తెలిపారు. గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు, రైతుల సమస్యలు, పేద కుటుంబాల అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. గ్రామంలో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.

**నాయకులు, కమిటీ సభ్యుల హాజరు**

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుదర్శన్ రావు, సొసైటీ డైరెక్టర్ సాయిలు, వార్డు సభ్యుడు దుబ్బాక సంతోష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అశోక్, డీకే స్వామి, యమున, అలాగే సంతోష్, పర్వయ్య, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు కొత్త రాజు, బుల్లె బాలమల్లు, పద్మారెడ్డి, కడారి మల్లేశ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ రైతులు, లబ్ధిదారులు, మహిళలు, గ్రామస్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభంతో రైతులకు స్థానికంగానే ధాన్యం విక్రయించే అవకాశం లభించగా, రెండు కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మార్కౌట్ ఇవ్వడంతో గ్రామంలో సంతోషకర వాతావరణం నెలకొంది. రైతుల పంటకు కొనుగోలు సౌకర్యం కల్పించడం, అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేర్చే దిశగా చర్యలు తీసుకోవడం గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నాయకులు తెలిపారు.

# లింగయ్యపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రం..

సద్వినియోగం చేసుకోవాలని సూచన

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం లింగయ్యపల్లి గ్రామంలో రైతుల సౌకర్యార్థం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం ప్రారంభంతో పంటను విక్రయించేందుకు రైతులకు స్థానికంగానే అవకాశం కల్పించినట్లయింది. పంట చేతికొచ్చిన సమయంలో రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి విక్రయించుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. గ్రామంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంతో దూర ప్రాంతాలకు ధాన్యాన్ని తరలించాల్సిన అవసరం లేకుండా రైతులకు కొంత మేరకు రవాణా భారం తగ్గే అవకాశం ఉంది. కొనుగోలు కేంద్రం ద్వారా ధాన్యం విక్రయించే సమయంలో రైతులు సంబంధిత పత్రాలు, వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ధాన్యం



నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజయ్య మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ధాన్యం విక్రయించే సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సహకారం అందించేందుకు గ్రామస్థాయిలో కృషి చేస్తామని తెలిపారు. రైతుల పంటకు సరైన మార్కెటింగ్ సౌకర్యం కల్పించడం ద్వారా వారికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శిరీష, గ్రామ పంచాయతీ కార్యదర్శి నవనీత, గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు, గ్రామ సంఘం మహిళా సభ్యులు, రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. కొనుగోలు కేంద్రం ప్రారంభం సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు రైతులు హర్షం వ్యక్తం చేశారు

# ఎల్లారెడ్డి మోడల్ స్కూల్ విద్యార్థులకు అత్యుత్తమ ప్రతిభ



**ఎల్లారెడ్డి, అక్టోబర్ -1(ప్రజా జ్యోతి )**ఎల్లారెడ్డి ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్) విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ స్పెల్ బి పోటీల్లో ఈ విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ప్రిన్సిపల్ గాంధీ తెలిపారు.క్విజ్ పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతిని విద్యార్థిని ఫైజియా, స్పెల్ బి పోటీలో ద్వితీయ బహుమతిని కె. అశ్విని సొంతం చేసుకున్నారు. వీరు అదనపు కలెక్టర్ విక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు.అదేవిధంగా మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో విద్యార్థిని సంగీత పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఈ విద్యార్థులకు గైడ్ టీచర్ గా హెచ్. రాజశేఖర్ వ్యవహరించారు.విజేతలను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించింది.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా గాంధీ, ఎల్,బీ శాస్త్రి జయంతి వేడుకలు



**ఎల్లారెడ్డి, అక్టోబర్ 1(ప్రజా జ్యోతి )**స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇ. లక్ష్మీనారాయణ గాంధీ, శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జరిగిన సమావేశంలో ప్రిన్సిపల్ డా. ఇ. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... భారత జాతిపిత మహాత్మా గాంధీ సత్యం, అహింస అనే ఆయుధాలతో బ్రిటీష్ పాలన నుండి స్వాతంత్ర్యం తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. భారత రెండవ ప్రధానిగా లాల్ బహదూర్ శాస్త్రి స్వచ్ఛమైన రాజకీయాలకు, నిరాడంబరతకు నిలువెత్తు రూపమని కొనియాడారు.కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. చంద్రకాంత్ మాట్లాడుతూ గాంధీజీ దక్షిణాఫ్రికాలో సాగించిన తొలి సత్యాగ్రహం గురించి, శాస్త్రి గారు 16 ఏళ్ల వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో చేరి ఏడేళ్ల పాటు జైలు శిక్ష అనుభవించారని తెలిపారు.తెలుగు శాఖ అధ్యక్షుడు, ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ డా. శంకరయ్య మాట్లాడుతూ... గాంధీజీ ఖాదీ వస్త్రాలు ధరించి అంటరానితనం నిర్మూలనకు కృషి చేశారని, శాస్త్రి గారు పేదరికంలో పెరిగినా పట్టుదలతో ఉన్నత స్థాయికి ఎదిగారని, విద్యార్థులు వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ డా. వి. శంకరయ్య, టిఎస్కెసి కో-ఆర్డినేటర్ జంగం శివకుమార్, అధ్యాపకులు నాగానిక, డా. అరుణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ పిఓలు చంద్రకాంత్, రాణి, డా. గంగారెడ్డి, డా. సిద్ధు రాజు, కృష్ణ ప్రసాద్, డా. గోదావరి, శశిధర్, సంతోష్, సురేష్ రెడ్డి, సంగీత, కీర్తి, స్వప్న, మహమూద్, పవన్ కుమార్, నరేష్ గౌడ్, లక్ష్మణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రెండో విడతలో మున్సిపాలిటీలో 98 ఇండ్లు మంజూరు



మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్

**ఎల్లారెడ్డి, అక్టోబర్ -1:(ప్రజా జ్యోతి )** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ఎల్లారెడ్డి మున్సిపల్ లో రెండో విడతలో 98 ఇళ్లు మంజూరు అయ్యాయని మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ తెలిపారు.ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కృషితో ఈ ఇళ్లు మంజూరు అయ్యాయని, అందులో భాగంగా ఈ రోజు 1వ వార్డులో రెండు ఇళ్లకు మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో నిరుపేదల సొంత ఇంటి కల నెరవేరుతోందని, లబ్ధిదారులు ఇళ్లను మంచి నాణ్యతతో నిర్మించుకోవాలని సూచించారు. ఇళ్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జె. జగ్జీవన్, సొసైటీ వైస్ చైర్మన్ మత్తమల ప్రశాంత్ గౌడ్, కౌన్సిలర్లు గాయత్రి శ్యామ్, గఫార్, దశరథ్, లక్ష్మి శంకర్, కో-ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# నేడు అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక గ్రామ సభలు

**గాంధారి, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి)** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని గాంధారి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో శుక్రవారం ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రాజేశ్వర్ తెలిపారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై గ్రామ సభల్లో చర్చించి, అవసరమైన తీర్మానాలు చేయనున్నట్లు పేర్కొన్నారు.గ్రామ సభల్లో ప్రధానంగా శక్త్ పంచాయతీ కార్యక్రమం, వీబీ--జీ రామ్ జీ పథకం కింద గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి వాటిపై చర్చించి తీర్మానాలు చేయడం, లఖ్‌పతి దీదీ కార్యక్రమం తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. అలాగే గ్రామాభివృద్ధికి సంబంధించిన ఇతర ముఖ్యమైన అంశాలను కూడా సభలో చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.గ్రామ ప్రజలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు గ్రామ సభలకు హాజరై విజయవంతం చేయాలని ఎంపీడీవో రాజేశ్వర్ కోరారు

# స్టేషన్ తండాలో వి.బి.జి. రాంజీ పనులపై అవగాహన




**ఇందల్వాయి:( ప్రజా జ్యోతి ) అక్టోబర్. 1** ఇందల్వాయి మండల కేంద్రంలోని స్టేషన్ తండా గ్రామపంచాయతీ పరిధిలో వి.బి.జి. రాంజీ కార్యక్రమం ద్వారా చేపట్టాల్సిన పనులపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో అవసరమైన మౌలిక సదుపాయాలను గుర్తిస్తూ గ్రామ కంట మ్యాప్‌ను రూపొందించి, అందులో చేపట్టాల్సిన పనులను ప్రజలకు వివరించారు.అనంతరం గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులపై గ్రామ ప్రజలతో చర్చించారు. గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, ఉపాధి కల్పించే పనులను గుర్తించి ప్రణాళిక రూపొందించుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీవో పోశెట్టి హాజరయ్యారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముదిరాజ్ దుర్గామాతకు భూమి పూజ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 1(ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ముదిరాజ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా భక్తిశ్రద్ధలతో దుర్గామాతను నెలకొల్పడం జరుగుతున్న సందర్భంగా యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం దుర్గామాత అమ్మవారి ప్రతిష్ట స్థలంలో ముగ్గు పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, యువజన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యర్థ ఇనుప ముక్కలతో మాదకద్రవ్యాలపై అవగాహన




**ప్రజాజ్యోతి, ఏర్గట్ల:** ఏర్గట్ల మండలకేంద్రానికి చెందిన బాలాజీ వెల్డింగ్ వర్క్స్ నిర్వాహకుడు రాజారాపు సతీష్ తన వెల్డింగ్ నైపుణ్యంతో వినూత్న కళాఖండాన్ని రూపొందించారు. పనికిరాని ఇనుప వ్యర్థాలను ఉపయోగించి మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను తెలియజేసేలా మనిషి ఆకారాన్ని తీర్చిదిద్దారు. మాదకద్రవ్యాలకు బానిసైన వ్యక్తి శారీరకంగా, మానసికంగా ఎలా కుంగిపోతాడో ప్రతిబింబించే విధంగా ఈ కళాఖండాన్ని రూపొందించారు. "మాదకద్రవ్యాలకు నో చెప్పండి" అనే సామాజిక సందేశాన్ని అందించేలా రూపొందించిన ఈ సృజనాత్మక ప్రయత్నం చూపరులను ఆకట్టుకుంటోంది. పనికిరాని ఇనుప వ్యర్థాలను సృజనాత్మకంగా వినియోగిస్తూ సమాజానికి ఉపయోగపడే సందేశాన్ని అందించడంపై స్థానికులు సతీష్‌ను అభినందిస్తున్నారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా ఇలాంటి వినూత్న అవగాహన కార్యక్రమాలు అవసరమని వారు పేర్కొన్నారు.

## 5వ రోజుకు చేరిన కిసాన్ మోర్చా సైకిల్ యాత్ర



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి) :** బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని,ఆ హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సైకిల్ యాత్ర గురువారం 5వ రోజుకు చేరింది. ఇందులో భాగంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి సుద్దపల్లి, వెస్లీ నగర్, మెంట్రాజ్ పల్లి చౌరస్తా, గన్యతాండ, బాల్ నగర్, మాదాపూర్ చౌరస్తా, సికింద్రాబాద్, పడకల్ తండా, పడకల్, మనోహరాబాద్, జక్రాన్ పల్లి, అర్గుల్ వరకు సైకిల్ యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా దినేష్ కులాచారి మాట్లాడుతూ షరతులు లేకుండా రూ. 2 లక్షల వరకు రైతు రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని,కౌలు రైతులకు కూడా రైతు భరోసా వర్తింపజేయాలని,అన్ని రకాల వడ్లకు బోనస్ అందించడంతో పాటు,మేనిఫెస్టోలో పేర్కొన్న 10 రకాల పంటలకు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రైతు కూలీలకు సంవత్సరానికి రూ. 12000 ఆర్థిక సాయం అందించాలని,పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను రాష్ట్రంలో అమలు చేయాలని, నిజామాబాద్ నగరంలో జాతీయ పసుపు బోర్డు కార్యాలయ నిర్మాణానికి ప్రభుత్వం వెంటనే స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ (బోధన్), ముత్యంపేట్ చక్కెర కర్మాగారాలను తెరిపించాలని,రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు (ఎఫ్ పీవో) తగిన ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందించాలన్నారు. ఈ సైకిల్ యాత్ర కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పాటుకూరి తిరుపతిరెడ్డి, ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్, యువ మోర్చ జిల్లా అధ్యక్షులు వంశీ గౌడ్, ఓం సింగ్ నాయక్, కర్క గంగారెడ్డి, ఆనంత్ రెడ్డి, వెల్మ గంగారెడ్డి, కన్నెపిల్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో కాకతీయ విద్యార్థుల సత్తా




**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి) :** ఈ నెల 27న తెలంగాణ జపాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్గొండలో నిర్వహించిన షోటోకన్ 11వ తెలంగాణ రాష్ట్ర కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో జిల్లా కేంద్రంలోని కాకతీయ విద్యాసంస్థల విద్యార్థులు ప్రతిభ చాటారు.రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఈ పోటీల్లో కాకతీయ విద్యాసంస్థలకు చెందిన 10 మంది విద్యార్థులు పాల్గొని వివిధ విభాగాల్లో పతకాలు సాధించారు. అలాగే వారియర్స్ కప్‌ను కాకతీయ విద్యార్థులు సొంతం చేసుకున్నారు. అండర్ 14 విభాగంలో కటా, కుమితేలో ప్రథమ స్థానాలు సాధించగా, బి. హర్షిత కుమితేలో ద్వితీయ స్థానం, కటాలో తృతీయ స్థానం సాధించింది. బి.హితజ్ఞ కటాలో తృతీయ స్థానం సాధించింది. అండర్ -13 విభాగంలో జి. శ్రీకరి కటాలో ప్రథమ, కుమితేలో ద్వితీయ స్థానం సాధించగా, ఐశ్వర్య కటాలో తృతీయ స్థానం సాధించింది. అండర్ -12 విభాగంలో షీమా నాజ్ కుమితేలో ద్వితీయ, కటాలో తృతీయ స్థానం సాధించింది. ఎ. రిషిక, జి. హరిప్రియ, కె. వైష్ణవి, ఆరాధ్య కటా విభాగంలో తృతీయ స్థానాలు సాధించారు.పతకాలు సాధించిన విద్యార్థులను కరాటే మాస్టర్ ఎం. బ్రాహ్మిణి అభినందించి, విజేతలకు బహుమతులు అందజేశారు.

## గంగారం తండాలో వి.బి.జి. రాంజీ పనుల పట్టిక ఏర్పాటు



**ఇందల్వాయి:( ప్రజా జ్యోతి) అక్టోబర్. 1** ఇందల్వాయి మండల కేంద్రంలోని గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలో వి.బి.జి. రాంజీ కార్యక్రమం ద్వారా చేపట్టాల్సిన పనుల పట్టికను గ్రామ సర్పంచ్ సంగీత దిలీప్, ఉపసర్పంచ్ ధూమ ఆధ్వర్యంలో రూపొందించారు. గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను గుర్తించి పట్టికలో పొందుపరిచారు.గ్రామంలో అవసరమైన మౌలిక సదుపాయాలు, ఉపాధి హామీ పథకం కింద చేపట్టాల్సిన పనులపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఏపీవో పోశెట్టి ఆదేశాల మేరకు గ్రామంలో అవసరమైన పనులను గుర్తించి ప్రణాళికాబద్ధంగా చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ రవి, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, శ్రీను, గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వీడీసీలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి



**డీజీపీ సీవీ ఆనంద్‌ను కలిసిన తాళ్లరాంపూర్ గ్రామ బాధితులు**

**ప్రజాజ్యోతి,బాల్కొండ ప్రతినిధి, అక్టోబర్ 1:** నిజామాబాద్ జిల్లా పరిధిలో గ్రామ బహిష్కరణ, సామాజిక వెలివేత, కులవృత్తులపై ఆంక్షలు విధిస్తున్న గ్రామ అభివృద్ధి కమిటీలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో డీజీపీ సీవీ ఆనంద్‌ను తాళ్లరాంపూర్ గ్రామ వీడీసీ బాధితులతో కలిసి ఆయన కలసి వినతిపత్రం అందజేశారు.ఆర్మూర్, బాల్కొండ, నిజామాబాద్ గ్రామీణ నియోజకవర్గాల పరిధిలో కులవృత్తులపై ఆంక్షలు విధిస్తూ, వాటిని వ్యతిరేకించిన వారిని గ్రామ బహిష్కరణకు, సామాజిక వెలివేతకు గురిచేస్తున్నారని ఈ సందర్భంగా డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు. కల్లు గీయడం, చేపలు పట్టడం--అమ్మడం, చావు డప్పులు మోయడం, గడ్డం గీయడం, బట్టలు ఉతకడం వంటి సంప్రదాయ వృత్తులపై ఆంక్షలు విధించడం వల్ల ఆయా వృత్తులపై ఆధారపడిన కుటుంబాలు జీవనోపాధి కోల్పోతున్నాయని తెలిపారు.ఆంక్షలను వ్యతిరేకించిన వారిని గ్రామం నుంచి వెలివేయడం, వారితో మాట్లాడకుండా ఆంక్షలు విధించడం, ఆలయాల్లోకి వెళ్లకుండా అడ్డుకోవడం, పాలు, నీళ్లు అందించకుండా ఆదేశించడం వంటి చర్యలు మానవ హక్కులకు విరుద్ధమని పేర్కొన్నారు. వేల్పూరు మండలంలోని రామన్నపేట, జక్రంపల్లి, సావెల్, ఇందలవాయి మండలంలోని గన్నారం తదితర గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలను డీజీపీకి వివరించారు.నాయి బ్రాహ్మణులు, రజకులు, గొల్ల--కురుమలు, గీత కార్మికులు, మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాల్లో చట్టబద్ధత లేని వీడీసీలను తక్షణమే రద్దు చేయాలని వీడీసీ వ్యతిరేక పోరాట సమితి నాయకుడు బట్టు శ్రీధర్ డిమాండ్ చేశారు.వీడీసీల కార్యకలాపాలను నియంత్రించేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని, బాధితులకు రక్షణ కల్పించి, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఐఎల్‌పీఏ రాష్ట్ర అధ్యక్షులు అడ్వకేట్ విజయ్ దేవరాజ్ కోరారు. న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తాళ్లరాంపూర్ బాధితులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ ఆంజనేయులు, బాధితులు సుదర్శన్, నర్సాగౌడ్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల అందజేత



**ప్రజాజ్యోతి,ఏర్గట్ల;**మండలంలోనీ బట్టాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఎంపికైన ఎనిమిది మంది లబ్ధిదారులకు గురువారం మంజూరు పత్రాలను అందజేశారు. గ్రామ సర్పంచ్ భూషణవేణి ప్రవీణ్ యాదవ్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు, ఉపసర్పంచ్ మూడ్ దయానంద్‌తో కలిసి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వనిత, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సోమ్లానాయక్ తాండ గ్రామపంచాయతీ భవనానికి మార్క్‌అవుట్



**గాంధారి, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని సోమ్లానాయక్ తండా గ్రామపంచాయతీలో ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు సహకారంతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి మార్క్‌అవుట్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ హరిత -సంతోష్, ఎంపీడీవో రాజేశ్వర్ , ఏఈ, ఉప సర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు, కార్యదర్శి, బూర్గుల్ సర్పంచ్ సౌమ్య -మోహన్, మాజీ సర్పంచ్ రవీందర్, తాండా నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి సహకరిస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావుకు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వారు పేర్కొన్నారు.

## ఎల్లారెడ్డిలో 'సేవా సంకల్ప్ అభియాన్' - అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లకు సన్మానం




**ఎల్లారెడ్డి, అక్టోబర్ 1:(ప్రజా జ్యోతి )** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజకీయ జీవితంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డి పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లను ఘనంగా సన్మానించారు.ఎల్లారెడ్డి పట్టణంలోని 1, 6, 9, 10, 12 వ వార్డులలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ బీజేపీ అధ్యక్షులు అగల్ దివిటీ రాజేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లను శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... 3 నుండి 6 సంవత్సరాల చిన్నారులకు విద్యాబోధన, వారి ఎదుగుదల, ఆరోగ్య పర్యవేక్షణ, పౌష్టికాహారం అందించడంతో పాటు గర్భిణీలు, బాలింతలకు సలహాలు, సూచనలు అందిస్తూ అంగన్వాడీ టీచర్లు అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు.బీజేపీ నాయకులు మర్రి బాలకిషన్ మాట్లాడుతూ... సమాజంలో అంగన్వాడీ టీచర్ల సేవలు ఎంతో విలువైనవని, వారిని గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ గౌరవం వారికి మరింత ఉత్సాహాన్ని, సేవా స్ఫూర్తిని కలిగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీను, ఉపాధ్యక్షులు కాశినాథ్, యువ నాయకులు కె. రవి, పి. రమేష్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీకే తండాలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ఇందల్వాయి:( ప్రజా జ్యోతి ) అక్టోబర్. 1** ఇందల్వాయి మండల కేంద్రంలోని జీకే తండా గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ శిరీష మహిపాల్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించుకోవాలని సూచించారు. సర్పంచ్ శిరీష మహిపాల్ మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రకారమే కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించుకోవాలని సూచించారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యాన్ని గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని రైతులకు తెలిపారు. ప్రభుత్వం రైతులు, పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి కాంటా వేయించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రజిత, వార్డు సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# పోలీసు కళాబృందంతో ప్రజలకు అవగాహన

**మాదకద్రవ్యాలు, మహిళల రక్షణకోసం**
**కొత్త చట్టాలపై అవగాహన**
**జనవరి నుండి సెప్టెంబర్ వరకు**
**106 అవగాహణ కార్యక్రమాలు**
**నిజామాబాద్ పోలీస్ కమిషనర్**
**సాయిచైతన్య వెల్లడి**

**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి) :** యువత మాదక ద్రవ్యాలకు భానిస కాకుండా, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండేలా, మహిళ రక్షణ కోసం ప్రత్యేక చట్టాలపై అవగాహన కల్పిస్తూ సమాజంలో తప్పులు?నేరాలు జరుగకుండా ముందస్తుగా ప్రజలలో పాటలు, నాటకాల రూపంలో పోలీసు కళాబృందం చైతన్యం కలిగించడం జరుగుతుందని నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయిచైతన్య తెలిపారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పోలీస్ స్టేషన్ల పరిధిలలో గల గ్రామాలకు పోలీస్ కళాబృందం వెళ్లి ప్రజలను చైతన్యం కల్పిస్తున్నారని తెలిపారు. నిజామాబాద్ పోలీస్ కళా బృందం వారు జనవరి 2026 నుండి సెప్టెంబర్ 2026 వరకు 106 కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.పోలీస్ సిబ్బంది ఒక కళాబృందముగా ఏర్పడి ప్రతీ పల్లెలో తీవ్రతరమైన సైబర్ నేరాలు, డ్రగ్స్ వినియోగం, మహిళల రక్షణ, ముఢనమ్మకాల పై అవగాహన కల్పిస్తూ ప్రజలను కొంత మంది స్వార్ధ పరులు బలహీనతను సొమ్ము చేసుకుంటునారన్న సమాచారం మేరకు ప్రజల మనస్సులో ఇంకా పటిష్టంగా ఉండటాన్ని దృష్టిలో పెట్టుకుని నిజామాబాద్ జిల్లా పోలీస్ శాఖ కళాబృందం వినూత్న ప్రచార పద్ధతులను చేపడుతుందన్నారు. కల్తీ కల్లు వద్దు జీవితం ముద్దు, కల్తీ



కల్లువలన అనారోగ్యానికి గురవుతారని, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని, రోడ్డు ప్రమాదాలకు ముఖ్య కారణం హెల్మేటు పెట్టుకోకపోవడం, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, మద్యం సేవించి వాహానం నడపటం, రాంగ్ రూట్లో వెల్లడం, ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబందనలు ప్రతీ ఒక్కరు పాటించాలని రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని అవగాహన కల్పిస్తున్నారన్నారు. మహిళలు ఏవైనా అసౌకర్యానికి గురైనప్పుడు షీ టీమ్ నెంబర్ 87126-59795 లేదా డయల్ 112కు కాల్ చేసి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ?మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నప్పుడు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ రికవరీ చేయించుకోవచ్చన్నారు.



ఆన్ లైన్ మోసాల పై హెచ్చరిక సైబర్ మోసాల నుండి రక్షణ కోసం అప్రమత్తంగా ఉండండి. ఏదైనా మోసానికి గురైతే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు ఫోన్ చేయాలన్నారు.మాదకద్రవ్యాల వినియోగం నేరం చట్టపరమైన శిక్షకు లోనవుతారని, యువత మాదక ద్రవ్యాల నుంచి దూరంగా ఉండాలని, మాదక ద్రవ్యాల సంబంధించిన సమాచారం తెలిసినట్లయితే 1908కు అందించగలరన్నారు.ప్రతీ గ్రామంలో సి.సి కెమెరాల ఏర్పాటు వాటి సంరక్షణ,చైన్ స్నాచర్ల గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు మొదలగు వాటిపై పాటలతో,నాటకాలతో, మాటలతో ప్రజలకు అర్ధం అయ్యే విధంగా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కళాబృందానికి అన్ని గ్రామాలలో ప్రదర్శన సమయంలో మంచి స్పందన వస్తుందని సీపీ తెలిపారు.

# వివాదాస్పద పుస్తకం రాసిన హమారా ప్రసాద్ కఠిన చర్యలు తీసుకోవాలి



**బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పోతుల పురుషోత్తం**

**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి) :** బీజేపీ ఏనాడూ బాబాసాహెబ్ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేయదని, వివాదాస్పద పుస్తకం రాసిన హమారా ప్రసాద్ పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పోతుల పురుషోత్తం, ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారి బి.ఆర్. శివప్రసాద్ లు డిమాండ్ చేశారు. గురువారం బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోతుల పురుషోత్తం, బి.ఆర్. శివప్రసాద్ లు మాట్లాడుతూ ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారి బి.ఆర్.శివప్రసాద్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను ప్రపంచ మేధావిగా గౌరవిస్తుందన్నారు. హమారా ప్రసాద్ అనే వ్యక్తి రాసిన పుస్తకాన్ని బీజేపీకి ఆపాదించడం అత్యంత శోచనీయమన్నారు.. కొందరు వ్యక్తులు తెరవెనుక ఉండి బీజేపీని బద్నాం చేయడానికే ఇలాంటి వివాదాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. దళిత సమాజాన్ని బీజేపీకి దూరం చేయాలని, హిందూ సమాజంలో చీలికలు తీసుకురావాలని వారు పన్నుతున్న కుట్రలను బీజేపీ ఎప్పటికీ సాగనివ్వదన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే ఈరోజు ఒక సామాన్య చాయ్‌వాలా, ఓ బీసీ బిడ్డ అయిన నరేంద్ర మోదీ దేశానికి ప్రధానమంత్రి కాగలిగారన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం అంబేద్కర్ నడయాడిన పవిత్ర ప్రదేశాలను పంచ తీర్థాలుగా అభివృద్ధి చేస్తోందన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికో పరిమితమైన వ్యక్తి కాదని, ఆయన దేశ ప్రజలందరి ఆస్తి అని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ప్రధాన కార్యదర్శులు గుంజలి నాగభూషణ్, పులి యుగంధర్, ఉపాధ్యక్షులు ఎడ్ల బాలకృష్ణ, మురళీకృష్ణ, దయా ప్రవీణ్, జిల్లా కోశాధికారి పవర్ సాయినాథ్, కార్యదర్శులు రాహుల్, అఖిలేష్, బుడ్డా సృజన్, శ్రీనివాస్, శంకర్, కార్యవర్గ సభ్యులు సతీష్, శ్రీనివాస్, మహేందర్, అవినాష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీవోపై మండల అభివృద్ధి అధికారికి ఫిర్యాదు



**ముప్కాల్, ప్రజాజోతి అక్టోబర్ 1** ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన శారద స్వయం సహాయక సంఘం సభ్యురాలు బి. సువర్ణ, మండల అభివృద్ధి అధికారికి ఫిర్యాదు చేశారు. సెప్టెంబర్ 28న ముప్కాల్ ఏపీవోతో పాటు వచ్చిన మరో వ్యక్తి తమ స్వయం సహాయక సంఘానికి సంబంధించిన వివరాలను అడిగారని ఫిర్యాదులో పేర్కొన్నారు.తమ సంఘానికి సంబంధించిన వివరాలను అడిగిన తీరుతో ఇబ్బందికి గురయ్యామని ఆమె తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల వివరాల విషయంలో తగిన విధానాలను పాటించాలని, ఈ విషయంపై పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని మండల అభివృద్ధి అధికారిని కోరారు.

# కెసిఆర్ కిట్టు స్థానంలో పేదింట ఆడబిడ్డకు హకీమ్ తాత కిట్

**ప్రజా జ్యోతి, అక్టోబర్ 1** పోతంగల్ పేద కుటుంబాల్లో తొలి ఆడబిడ్డ జన్మిస్తే సొంత ఖర్చుతో కిట్ అందజేత పోతంగల్: ఆడబిడ్డ పుట్టిందంటే భారం కాదని ఆ కుటుంబానికి ఆ బిడ్డ ఒక వరమని చాటి చెబుతూ సామాజిక సేవకుడు, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ ఎం ఏ హకీమ్ తనదైన సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. పేద కుటుంబాల్లో మొదటి కాన్పులో ఆడబిడ్డ జన్మించిన వారికి తన సొంత ఖర్చులతో హకీం తాత కిట్ అందజేస్తూ అండగా నిలుస్తున్నారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వ హయాంలో ఆడబిడ్డల జననాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో కేసిఆర్ కిట్ పథకం అమలులో ఉండేది. ప్రభుత్వం మారిన అనంతరం ఆ పథకం నిలిచిపోయిన నేపథ్యంలో, పేద కుటుంబాలకు తనవంతుగా సహాయం చేయాలని ఉద్దేశంతో డాక్టర్ ఎంఏ హకీమ్ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలుస్తోంది.



పోతంగల్ మండలంలోని వివిధ గ్రామాల్లో మొదటి కాన్పుల్లో ఆడబిడ్డ జన్మించిన పేద కుటుంబాలను గుర్తించి వారికి అవసరమైన వస్తువులతో కూడిన కిట్లు స్వయంగా అందజేస్తున్నారు. ఆడబిడ్డ పుట్టిన సందర్భాన్ని సంతోషంగా మార్చడంతో పాటు, ఆ కుటుంబానికి ఆప్యాయత, భరోసా కల్పించేలా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. సొంత డబ్బులతో ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా పేద కుటుంబాలకు సహాయం చేస్తుండడంతో హకీం తాత కిట్, స్థానికంగా చర్చనియాంశంగా మారింది. గ్రామాల్లో పలువురు హకీం సేవ కార్యక్రమాలను అభినందిస్తూ మాట్లాడుకుంటున్నారు. ఆడపిల్లల పట్ల సమాజంలో సానుకూల దృక్పథం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పలువురు పేర్కొంటున్నారు. పేదల అవసరాలను గుర్తించి తనకు సాధ్యమైనంత మేరకు సేవ చేయడమే లక్ష్యంగా డాక్టర్ ఎమ్ఏ హకీమ్ ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.

# బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులుగా ఈర్ల రాజ్ గణేష్



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి) :** బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులుగా ఈర్ల రాజ్ గణేష్ నియామకం అయ్యారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి ఆదేశాల మేరకు యువ మోర్చా ఇందూర్ జిల్లా అధ్యక్షులు రత్నంగారి వంశీగౌడ్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఈర్ల రాజ్ గణేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బీజేవైఎం ఇందూర్ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించిన ఎంపీ ధర్మపురి అరవింద్ కి, ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, పైడి రాకేష్ రెడ్డి, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి కి, రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డికి, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారికి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు వంశీ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు" తెలిపారు.

# ఉత్తమ రైతుగా ధనుంజయరెడ్డి






**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి) :**నిజామాబాద్ నగరంలో తారక్ రామానగర్ కు చెందిన కోడూరి ధనుంజయరెడ్డికి ఉత్తమ రైతు అవార్డు ప్రధానం చేశారు. తాటి మణెమ్మ, రాములు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ధనుంజయరెడ్డికి ఉత్తమ రైతు అవార్డును జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి నిలీమా, నగర మేయర్ ఉమారాణిలు బహుకరించారు. నగరంలోని కేసీఆర్ నగర్ లో గల కళ్యాణమండపంలో జరిగిన ప్రపంచ వయోవృద్దుల దినోత్సవ వేడుకల్లో ఉత్తమ రైతు అవార్డును అందజేశారు. ధనుంజయరెడ్డి వ్యవసాయంలో ఆధునిక పద్దతిలో సేంద్రియ ఎరువులతో వరి పండించంలో పేరుగడించారు. ఆయనకు అవార్డు బహుకరించిన నిర్వాహకులు ఫౌండేషన్ చైర్మన్ వీరేశం, వైస్ చైర్మన్ అశోక్ కుమార్, కార్యదర్శి సత్యనారాయణలకు ధన్యవాదాలు తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షురాలు.

**. లచ్చావార్ సుహాసినినితిన్.**



**రెంజల్, అక్టోబర్ 01(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షురాలు లచ్చావార్ సుహాసినినితిన్ పై అధికారుల ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాటాపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని అదేవిధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని రైతులు తమ ధాన్యాన్ని విక్రయించి లాభాలను పొందాలని దళరులను నమ్మి మోసపోవద్దని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జావిదోద్దిన్, ఐకేపీ సిబ్బంది, శివ, రాజు, విఓఏ లు, గ్రామ సంఘం అధ్యక్షులు పుష్పలత,వార్డు మెంబెర్స్ గంగాధర్,వీడిసి అధ్యక్షులు కంఠం గంగారాం,గ్రామస్తులు చంద్రశేఖర్, జాడిసాయిలు, హన్మంతు,పోశెట్టి, శేఖర్,సాయిలు, దేవీలాల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత బీజేపీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి



**ఇందల్వాయి, అక్టోబర్ 01,(ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త సట్ల బాలగంగాధర్ తల్లి ఇటీవల మృతి చెందగా, విషయం తెలుసుకున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారి నివాసానికి వెళ్ళి కుటుంబ సభ్యులకు తమ గాఢ సానుభూతిని తెలిపారు.అదేవిధంగా, సిర్నాపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కార్యకర్త సందీప్ గౌడ్ నానమ్మ ఇటీవల కాలం చేయడంతో వారి కుటుంబాన్ని జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి పరామర్శించి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు నాయిడి రాజన్న, మండల ఇన్చార్జి అధ్యక్షుడు శ్రీనివాస్ జెల్లెల, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తన్నీరు వాసు, సిర్నాపల్లి సర్పంచ్ సాయి కృష్ణ, స్టేషన్ తాండ సర్పంచ్ భగత్ సింగ్ పవర్, నల్లవెల్లి సర్పంచ్ కన్నె రాజేందర్, పార్టీ నాయకులు విష్ణు రెడ్డి, సక్కి శ్రీనివాస్, మహేష్, తెడ్డు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ విద్యుత్ వినియోగంపై పెంచేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలి



**నిజామాబాద్ విద్యుత్ శాఖ ఎస్.ఈ. రాజేశ్వర్ రావు**

**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి) :** టీజీఎన్ పీడీసీఎల్, టీజీఆర్ఈడిసీవో, బ్యాంకుల సంయుక్త ఆధ్వర్యంలో కేంద్ర నూతన పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ (ఎంఎన్ఆర్ఈ) మార్గదర్శకాల మేరకు సేవా సేతు అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమం నేటి నుంచి 3వ తేది వరకురకు నిజామాబాద్‌లో నిర్వహించబడుతోందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు సౌర విద్యుత్ వినియోగం, రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలు, పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా లభించే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఎస్ఈ (ఆపరేషన్స్) రాజేశ్వర్ రావు మాట్లాడుతూ గృహ అవసరాల కోసం సౌర విద్యుత్‌ను వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. టీజీఆర్ఈడీ సీవో రవీందర్ మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకం కింద ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వివరాలను ప్రజలకు వివరించారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబం ఈ సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎస్ బిఐ డీజీఎం బిజయ కుమార్ సాహూ మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకం కింద బ్యాంకుల ద్వారా అందుబాటులో ఉన్న రుణ సదుపాయాలను వివరించారు. పథకం మార్గదర్శకాల ప్రకారం 3 కెడబ్ల్యూ?వరకు సోలార్ వ్యవస్థల ఏర్పాటుకు, ఆదాయ ధృవీకరణ పత్రం అవసరం లేకుండా 2 లక్షల వరకు రుణ సదుపాయం అందుబాటులో ఉందని వివరించారు. అలాగే పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా లభించే వివిధ ప్రయోజనాలను ప్రజలకు వివరించి, అర్హత కలిగిన వారు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ బిఐ ఆర్ బీవో నిజామాబాద్ రీజినల్ మేనేజర్ రవికిరణ్, డీఈ ఆపరేషన్స్ ఎం.డి. ముక్తార్, డిఈ ఆపరేషన్స్ డిచ్‌పల్లి హరిచంద్, బ్యాంకర్లు, సోలార్ వెండర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థల ఏర్పాటు, ప్రభుత్వ సబ్సిడీ, బ్యాంకు రుణ సదుపాయాలు, పీఎం సూర్య ఘర్ పథకం ప్రయోజనాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడం, అలాగే పర్యావరణహితమైన పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967

# ఏతొండ సహకార సంఘం అధ్యక్ష పదవి దక్కించుకునేందుకు జరుగుతున్న ప్రయత్నాలు.

"51 ఎంక్వయిరీ నుంచి తప్పించుకునేందుకే మళ్లీ అధ్యక్ష పదవిపై కన్ను?
ఎత్తోండ క్యాంప్‌లో మాజీ సర్పంచ్ ఆనంద్ సంచలన ఆరోపణలు..

కోటగిరి,అక్టోబర్1, ,(ప్రజా జ్యోతి):కోటగిరి మండలంలోని ఎత్తోండ క్యాంప్ సహకార సంఘం అధ్యక్ష పదవిని తిరిగి దక్కించు కునేందుకు జరుగుతున్న ప్రయత్నాలపై రైతులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. గురువారం ఎత్తోండ క్యాంప్ లో రైతులు ఏర్పాటు చేసిన మాజీ సర్పంచ్ ఆనంద్ పలు ఆరోపణలు చేశారు. ఐతే ఈ ఆరోపణలపై సంబంధిత సోమశేఖర్ రావు వర్గం వివరణ తెలియాల్సి ఉంది. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ.గత నెల రోజులుగా సొసైటీ అధ్యక్ష పదవినిదక్కించుకునేందుకు వివిధ ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. గతంలో అధ్యక్షుడిగా పనిచేసిన సోమశేఖర్ రావుపై అవినీతి ఆరోపణలు ఉన్నాయని, ఆయన హయాంలో జరిగిన వ్యవహారాలపై 51వ ఎంక్వయిరీ కొనసాగుతోంద ని పేర్కొన్నారు. ఆ విచారణ లో తన పై వచ్చిన ఆరోపణల నుంచి తప్పించుకునేందుకే న్యాయస్థానం నుంచి స్టే ఆర్డర్ తెచ్చుకున్నారని ఆరోపించారు.సొసైటీ వ్యవహారాలకు సంబంధించి రూ.30 నుంచి రూ.40 లక్షలు ఖర్చు చేసి స్టే ఆర్డర్ తెచ్చుకున్నారనే ఆరోపణ లు తమ వద్ద ఉన్నాయని ఆనంద్ తెలిపారు. అలాగే గత పాలకవర్గం హయాంలో జరిగిన ఆర్థిక వ్యవహారాల పై 51వ ఎంక్వయిరీ ద్వారా నిజాలు వెలుగులోకి రావాల్సి ఉందన్నారు. రూ"4 లక్షల 90 వెల లతో విమాన టికెట్లు, విదేశీ పర్యటన, ఐఫోన్ కొనుగోలు తదితర అంశాలకు సంబంధించిన 56 పేజీల సమాచారం తమ వద్ద ఉందని ఆనంద్ పేర్కొన్నారు. వాహన ఖర్చుల కోసం రూ"లు 10,61,680 తీసుకున్న వ్యవహారం కూడా ఉందని ఆరోపించారు. ఈ అంశాలపై పూర్తి స్థాయి విచారణ జరిపి వాస్తవాలను రైతుల ముందుంచాలని డిమాండ్ చేశారు.సొసైటీలో ఒక్క రూపాయి అక్రమంగా వినియోగించినా అది అవినీతిగానేపరిగణించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. గత పాలకవర్గంపై క్రిమినల్ కేసులు నమోదైన విషయం రైతులకు తెలిసిందేనని,అదే విధంగా ఆయన పై కూడా కేసు కొనసాగు తోందని ఆరోపించారు.గత పాలక వర్గ సభ్యుల పై 51వ ఎంక్వయిరీ కింద ఒక్కొక్కరి పై భారీ మొత్తంలో రికవరీకి ఆదేశాలు జారీ అయ్యాయని ఆనంద్ తెలిపారు. ఈ నేపథ్యంలో విచారణ పూర్తికాకముందే మళ్లీ అధ్యక్ష పదవి కోసం ప్రయత్నించడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటని ఆయన ప్రశ్నించారు.సొసైటీ అభివృద్ధి చేయాలనే ఉద్దేశం నిజంగా



ఉంటే ఎమ్మెల్యే, రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డిని సంప్రదించి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. "సొసైటీని అభివృద్ధి చేయడానికా..? లేక 51వ ఎంక్వయిరీకి తెరదించడానికా..?" అని ఆనంద్ ప్రశ్నించారు.రైతుల కు పూర్తి సమాచారం తెలియకపోవడం వల్లే మళ్లీ అదే వ్యక్తిని అధ్యక్షుడిగా కోరుకోవడం జరుగుతోందని అన్నారు. 51వ ఎంక్వయిరీ, క్రిమినల్ కేసులు, ఆర్థిక లావాదేవీలపై స్పష్టత వచ్చే వరకు అధ్యక్ష పదవి విషయంలో నిర్ణయం తీసుకోరాదని రైతులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు అగ్గు హనుమంత్, ఆనంద్ కుమార్ ,శ్రీనివాస్, అల్ల హుద్దీన్ ,గోవింద్, జలయ్య, చెందు, రవికుమార్, రమేష్, గోపి, అర్జున్, తదితరులు పాలుగోన్నారు.

# బాల్కొండ నియోజకవర్గం క్రిస్టియన్ డెవలప్‌మెంట్ నూతన కమిటీ




**బాల్కొండ ఆర్సి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 30** నిజామాబాద్ జిల్లాబాల్కొండ నియోజకవర్గం: నియోజకవర్గ పరిధిలోని క్రైస్తవ సమాజ అభివృద్ధి, సంక్షేమం కోసం క్రిస్టియన్ డెవలప్‌మెంట్ కమిటీ పనిచేస్తుందని కమిటీ ప్రతినిధులు తెలిపారు. క్రైస్తవుల సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన వారికి చేరేలా అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. క్రైస్తవ ప్రార్థనా మందిరాలు, సమాజ సంక్షేమం, విద్య, ఉపాధి, మౌలిక వసతులు తదితర అంశాలపై దృష్టి సారించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో క్రైస్తవ సంఘాల ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. క్రైస్తవ సమాజ అభివృద్ధికి అవసరమైన అంశాలపై ప్రభుత్వ అధికారులకు వినతిపత్రాలు అందజేయడంతో పాటు, అర్హులైన వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు. సమాజంలో ఐక్యత, సేవా భావంతో ముందుకు సాగుతూ బాల్కొండ నియోజకవర్గ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషిస్తామని వెల్లడించారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులుగా ఎన్నుకోబడిన పాస్టర్ రాజరత్నం ఉపాధ్యక్షులు పాస్టర్ రణవీర్ జనరల్ సెక్రెటరీ పాస్టర్ ఫిలోమాన్ ట్రెజరర్ పాస్టర్ సీయోను ఎలక్షన్ కమిటీ అధ్యక్షులు పాస్టర్ దైవ చిత్తం బాల్కొండ నియోజకవర్గం సిసిఓసి కమిటీ అధ్యక్షులు జేమ్స్ భీంగల్ మండలాల అధ్యక్షులు పాస్టర్ సుధాకర్ వేల్పూర్ మండల్ అధ్యక్షులు పాస్టర్ నోవా బాల్కొండ మండల్ అధ్యక్షులు పాస్టర్ కృపానందం పాస్టర్ సామెల్ పాస్టర్ స్టీవెన్ పాస్టర్ అనంతరావు పాస్టర్ వినయ్ పాస్టర్ సామ్యూల్ పాస్టర్ లాజర్ పాస్టర్ డానియల్ పాస్టర్ పాల్ పాస్టర్ మనోహర్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# నేడు కోటగిరి మండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి.

ఇదే ఆహ్వానంగా ప్రతి ఒక్కరు హాజరు కావాలి.
మండల కాంగ్రెస్ అధ్యక్షులు.షాహిద్ హుస్సేన్.



**కోటగిరి ,అక్టోబర్ 1, ప్రజా జ్యోతి.** కోటగిరి మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు జాతిపిత మహాత్మా గాంధీ గాంధీ జయంతి కోటగిరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడుతుందని ఇదే ఆహ్వానంగా భావించి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని-- మండల ప్రజాప్రతినిధులకు, సీనియర్, మండల నాయకులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కోటగిరి మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షాహిద్ హుస్సేన్ ప్రతి ఒక్కరికి ఆహ్వానం పలికారు.

# బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు సంగం గ్రామ సర్పంచ్ ఆరిఫ్



పటేల్ గారి ఆధ్వర్యంలో డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ..

**ప్రజా జ్యోతి బోధన్. అక్టోబర్. 01.** బోధన్ మండలం సంగం గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆరిఫ్ పటేల్ గారి ఆధ్వర్యంలో కొత్త డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ ఈ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో రేషన్ కార్డులను గ్రామ సర్పంచ్ గ్రామప్రజలకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు కాంగ్రెస్ పార్టీ నాయకులు విట్టల్ రెడ్డి మాజీ పిఏ సిఎస్ చైర్మన్ కే. ముత్తారెడ్డి సుంకరి సాయిలు గ్రామ రెవిన్యూ పాలన అధికారి షఫీ గ్రామపంచాయతీ కార్యదర్శి సాయిలు మరియు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి ఎపిఎం.



**రెంజల్, అక్టోబర్ 01(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని సాటాపూర్, నీలా,రెంజల్,అంబేద్కర్ నగర్, రెంజల్, దూపల్లి, దండిగుట్ట, కునేపల్లి, బాగేపల్లి గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏపీఎం మోహన్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఏ గ్రేడ్ రకానికి ధర 2461, కామన్ రకానికి ధర 2441 గా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది శివ, కృష్ణ, భాస్కర్, పోశెట్టి, మణి, సర్పంచులు లచ్చావార్ సుహాసినినితిన్, తిరుపతి లలితబుజ్జి, మాధవ్, యోగేష్, ధనుంజయ్, నర్సవ్వ అబ్బయ్య,మల్లేష్, అనితనరేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు పరామర్శ



**ధర్పల్లి (ప్రజా జ్యోతి) అక్టోబర్1** భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు చెందిన పలువురి కుటుంబ పెద్దలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు దీంతో బిజెపి జిల్లా అధ్యక్షుడు రూరల్ నియోజకవర్గం ఇంచార్జి దినేష్ కులాచారి గురువారం రోజు బాధిత కుటుంబాలను పరామర్శించారు దర్పల్లి గ్రామానికి చెందిన సూరినీడా రాజశేఖర్ సీతాయిపేట బూత్ అధ్యక్షులు జంగిటి సుధాకర్ సీతాయిపేట తండా సభావాత్ ప్రకాశ్ ల ఇంటి వద్దకు వెళ్లి వారి కుటుంబాలను ఓదార్చారు ఈ కార్యక్రమంలో దర్పల్లి మండల శాఖ అధ్యక్షులు జిర్రా మహిపాల్ మాజీ జెడ్పిటిసి సభ్యుడు కర్క గంగారెడ్డి సరిచంద్ నాయక్ నరేష్ గౌడ్ నల్ల పెంటన్న రవీంద్ర నాయక్ కర్క బాల్ రెడ్డి రాజశేఖర్ తిరుపతి పంతులు దేవి సింగ్ అచ్చుత్ రాజ్ కొమిరే గంగాధర్ గడ్డం రాజేశ్వర్ నల్లా గంగారెడ్డి మోహన్ రెడ్డి సుమన్ ఉడ్డేటి గోపి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# పంట పండించే రైతులకు మద్దతు ధరకు అదనంగా బోనస్ రైతులకు ఊరట.



**కోటగిరి, అక్టోబర్ 1 ,(ప్రజా జ్యోతి).** కోటగిరి మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయం వద్ద గ్రామ సమాఖ్య అభినయ -2 గ్రూప్ ఐకెపి ఏపీఎం భాస్కర్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక తహసీల్దార్ గంగాధర్ హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కనీసం మద్దతు ధరతో పాటు ఏడు రకాల సన్నబట్లకు క్వింటాలు కు రూ" 500 బోనస్ అంది స్తుందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రకారం ఏ-గ్రేడ్ రకం ధాన్యాన్ని క్వింటాలుకు రూ.2,461, బీ-గ్రేడ్ రకం ధాన్యాన్ని రూ.2,441 చొప్పున కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. అదనంగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన ఏడు రకాల సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తోందని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని సూచించారు. దళారులను నమ్మి ధాన్యాన్ని తక్కువ ధరకు విక్రయించి రైతులు నష్టపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని సేవలు అందించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బర్ల మధుకర్, మార్కెట్ కమిటీ సన్నాళ్లకు చైర్మన్ గైక్వాడ్ హనుమంతు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షాహిద్ హుస్సేన్, పీఏసీఎస్ చైర్మన్ కూచి సిద్దు, మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎడ్డెడి శంకర్, వార్డు సభ్యుడు పత్తి అబ్బయ్య, నాయకులు అనిల్ కులకర్ణి, గణేష్, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు స్రవంతి, కార్యదర్శి అనిత, కోశాధికారి సవిత, ఉపాధ్యక్షురాలు సుమలత, సీసీ సాయిబాబు, అకౌంటెంట్ రాజు, వీవోలు హేమలత,రాజు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా పోలీసు స్కూలుకు రెండు కోట్ల విరాళం

## ఎంవైకే సంస్థకు డీజీపీ కృతజ్ఞతలు

**హైదరాబాద్ :** తెలంగాణ డీజీపీ సి. వి. ఆనంద్, యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ (వైఐపిఎస్) అకాడమిక్ బ్లాక్ నిర్మాణానికి ?2 కోట్ల సీఎస్సార్ అందించిన ఎంవైకే లాటిక్రెట్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్ సిబ్బంది పిల్లలతో పాటు సాధారణ పౌరుల పిల్లలకు కూడా నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ఈ పాఠశాలను అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇటువంటి సంస్థలు అందించే సహకారం వైఐపిఎస్ లో మెరుగైన మౌలిక వసతులను అభివృద్ధి చేయడానికి, విద్యార్థులకు ఎన్నో సంవత్సరాల పాటు ఉపయోగపడే సౌకర్యాలను కల్పించడానికి తమ ప్రయత్నాలకు ఎంతో విలువైన తోడ్పాటును అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సీఎస్సార్ ఫండ్ ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణ పనులను మరింత వేగంగా పూర్తి చేసేందుకు దోహదపడుతుందని డీజీపీ తెలిపారు. ఎంవైకే లాటిక్రెట్ మేనేజింగ్ డైరెక్టర్ మురళి యాదమా, అయన వారి బృందానికి ఈ కార్యక్రమంలో భాగస్వాములైనందుకు డీజీపీ కృతజ్ఞతలు తెలిపారు. వైఐపిఎస్ ద్వారా ప్రయోజనం పొందే విద్యార్థులకు వారి ఈ సహకారం చిరకాలం గుర్తుండిపోయే విలువైన మద్దతుగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

# బీసీలకు కనీసం ఒక ఎమ్మెల్సీ స్థానం కేటాయించాలి

**రామాయంపేట :** మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 2027 మార్చిలో ఖాళీ కానున్న రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో కనీసం ఒక స్థానాన్ని బీసీలకు కేటాయించాలన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ స్థానాలను అగ్రకులాలకు కేటాయించే నిర్ణయంపై పునరాలోచించాల్సిన అవసరం ఉందన్నారు.రెండు స్థానాల్లో కనీసం ఒక స్థానాన్ని బీసీలకు కేటాయించి సామాజిక న్యాయాన్ని పాటించాలని కోరారు.ఒకవైపు కులగణన సామాజిక న్యాయం,బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తామని చెబుతూ మరోవైపు బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించకపోవడం సరికాదన్నారు.బీసీలకు జనాభా ప్రాతిపదికన తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బడుగు,బలహీన వర్గాలకు పెద్దపీట

# బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు బేల్లాల్ గ్రామ సర్పంచ్ రాజు గారి ఆధ్వర్యంలో కొత్త డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ..



**ప్రజా జ్యోతి బోధన్ అక్టోబర్.1.** బోధన్ మండలంలోని బెల్లాల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ రామావత్ రాజు ఆధ్వర్యంలో కొత్త డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ చేశారు ఈ డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో బెల్లల్ గ్రామ సర్పంచ్ రాజు ఉప సర్పంచ్ అన్నపూర్ణ మాజీ సర్పంచ్ సంజీవ్ పంచాయతీ సెక్రటరీ సాయిలు వీఆర్వో సృజన్ వార్డు మెంబర్స్ కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ సంజీవ్, డీలర్ నాగేశ్వరరావు గ్రామ ప్రజలు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు

# మదనపల్లి-సికింద్రాపూర్ అటవీ ప్రాంతంలో ప్రత్యేక తనిఖీలు




**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) అక్టోబర్. 1** ఇందల్వాయి: మండల పరిధిలోని మదనపల్లి--సికింద్రాపూర్ సెక్షన్ అటవీ ప్రాంతంలో టేకు చెట్లను నరికేస్తున్నారన్న సమాచారంతో అటవీ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవి మోహన్ భట్ ఆధ్వర్యంలో బీట్ ఆఫీసర్లు, సెక్షన్ ఆఫీసర్లతో కలిసి అటవీ ప్రాంతంలో ప్రతి ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా రవి మోహన్ భట్ మాట్లాడుతూ.. అటవీ ప్రాంతంలో అక్రమంగా చెట్లను నరికివేయడం, అడవి జంతువులను వేటాడడం వంటి చర్యలను అడ్డుకునేందుకు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. వేటగాళ్లు అడవిలోకి ప్రవేశించకుండా ప్రత్యేక గస్తీ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.అటవీ సంపదను ధ్వంసం చేయడం, అడవి జంతువులను వేటాడడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠినమైన చర్యలు, శిక్షలు తప్పవని రవి మోహన్ భట్ హెచ్చరించారు. అటవీ సంరక్షణకు ప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరారు. ఈ తనిఖీల్లో సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.